సాహితీస్రవంతి

సీరియల్

హృదయాలు రెండు ఆశయం మొక్కటి

"సాక్షి"

1

అది జనవరి నెలరోజులు. అప్పుడు ఉదయం నాలుగు గంటలవుతుంది. పాలవాళ్లు అవునను, గేదెలను తోలుకొంటూ పాల సొసైటికి వెళ్ళుతున్న కేకలు వినిపిస్తున్నాయి. ప్రక్కవీధిలో కొందరు పేలు కొలువులు పాడుకొంటూ భజనలలో వెళ్ళుతున్నారు. ఇందిర నిద్రలేచింది. కండ్లు నులుముకొంటూ తలుపుదీసి బయటకు వచ్చింది. వీధులలో స్త్రీలు కళ్ళాపులు చల్లి, రకరకాల ముగ్గులు, గొబ్బిళ్ళు పెడుతున్నారు. చలి కొరికేస్తూంది.

ఇందిర తిరిగి ఇంటిలోకి వెళ్ళి, దీపం పెట్టి చేసింది. నిద్రపోతూవున్న తమ్ముళ్ళకు, చంటిదైన చెల్లెలికి చలివేయకుండా తొలగిన దుప్పట్లను తిరిగి కప్పింది. తరువాత తండ్రి ఫోటో దగ్గరకు వెళ్ళి కంటతడి పెట్టింది.

రాజన్నగారు ప్రజ్ఞాశాలి - భాషాభిమాని, అంతేగాదు - వారు ఆంధ్ర భాషాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. రాజన్నగారు కాలేజీలో ఆంధ్ర పండితులుగా వుంటూ, వారిని ఆశ్రయించిన విద్యార్థులకు విద్యాభిక్షను పెట్టడమేగాకుండా తమకు తోచిన మేరకు ఆర్థికంగా సహాయం చేసేవారు.

మిత్రులతో సారస్వత చర్చలు సాగించడంతోబాటు వారు అనేక గ్రంథాలను రచించారు కూడ.

తండ్రిని తలచుకొంటూ కంటతడితో నిలుచున్న ఇందిరకు బయటనుండి "అమ్మా" అంటూ పాల మనిషి పిలిచిన కేక వినిపించింది. పైట కొంగుతో కన్నులను తుడుచుకొంటూ, గ్లాసును పట్టుకు వెళ్ళి పాలు పోయించుకొంది.

"పెద్దయ్య చాల మంచి వారండి! వారిని చూసినప్పుడల్లా భగవంతుణ్ణి దర్శించినట్లు ఉండేది" అంటూ పాల మనిషి తన సాను భూతిని ప్రకటించి వెళ్ళి పోయింది.

పాలమనిషేకాదు - ఇంటిలో పాచిపని చేసే అవ్వమ్మకూడ వారిని 'పెద్దయ్య' అని పిలిచేది. రాజన్నగారంటే అందరికీ అభిమానం. రాజన్నగారు తెల్లారగటే లేచి, స్నానం చేసి, గ్రంథ పారాయణం చేసే వారు పాలమనిషి పిలుపుకు - పనిపనిషి పిలుపుకు వారే హాజరయ్యేవారు. రాజన్నగారు పోవటంతో ఇల్లే శూన్యమైంది.

ఆడపిల్లను ప్రసవించి రాజన్నగారి భార్య ఇంతకు ముందే యీ లోకాన్ని విడిచి వెళ్ళింది. అప్పటి నుండి పిల్లలకు రాజన్నగారే తల్లి, తండ్రికూడ. వారికి యెట్టి లోపం చేసేవారు కాదు.

రాజన్నగారికి ఉద్యోగం దొరికిన తరువాత యీ పట్టణానికి వచ్చారు. వారికి అప్పటికే నరసమ్మగారితో వివాహమైంది. ఆ దంపతులకు తొలిసంతానం ఇందిర. ఆమెకు ఇప్పుడు ఇరవై ఒకటవ యేడు. ఇందిర ఈ పట్టణంలోనే పుట్టింది. తరువాత మురళీ, తులసీ పుట్టారు. మురళికి ఇప్పుడు పన్నెండో యేడు, తులసికి ఆరు. చంటిదైన అరుణకు రెండున్నర సంవత్సరాలు వయస్సుంటుంది.

రాజన్నగారు ఆంధ్ర కావ్యాలలోని 'శ్రీ'పై యెంతో పరిశోధన సాగించి, ఆదర్శ వంతమైన ఆంధ్ర వనిత లక్షణాలను వివరిస్తూ వారొక గ్రంథాన్ని రచించారు. దాన్ని విశ్వ విద్యాలయంవారు ప్రచురించారుకూడ. అంతేగాదు - అందుకువారు ఒక బిరుదును ప్రసాదించారు. వీరు సారస్వతాభిమానియే గాదు - అభ్యుదయవాది. సంఘ సంస్కర్తలు కూడ. వారు తమ పుత్రిక ఇందిరను - తమ గ్రంథంలోని ఆదర్శ వనితకు ప్రతిబింబంగా చేయాలని ఆశించేవారు. అందుచేత వారు ఇందిరను ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివించారు. తరువాత ఆమెకు సాహిత్యంలోను సంస్కృతిలోను మంచి శిక్షణ యిచ్చారు. అనేక గ్రంథాలను చదివించారు. ఇందిర చాల తెలివిగలది కావటంచేత, అతి సులువుగా తండ్రి అభిప్రాయాన్ని గ్రహించి అందుకు అనువుగా స్వయంగా కృషి చేసింది.

సాధారణంగా రాజన్నగారు కాలేజీనుండి ఇంటికి రాగానే తమ గదిలో కూర్చుండి, అనేక గ్రంథాలను పఠించేవారు, రచించేవారు. వారి గదిలోని బీరువాలు అనేక పుస్తకాలతో నిండివున్నాయి. రాత్రివాట చాల సేపటివరకు నిద్రపోయేవారు కాదు. ఒకనాడు కాలేజీనుండి వస్తూండగానే మంచంమీద వాలిపోయారు. ఇందిర తండ్రి ఎగ్గుకువెళ్ళి, "బంట్లో యెలాగుంది, నాన్నా!" అంటూ అడిగింది.

"ఏమీ లేదమ్మా. కొంచెం నీరసంగా వుంది. కొంతి, మిరియాల కషాయాన్ని పెట్టి యివ్వు తల్లీ!" అంటూ అడిగారు.

"మురళీ!" అంటూ గుమ్మంలో నడుచుకొంటూ వున్న కొడుకును పిలిచారు. మురళి దగ్గరకు రాగానే, "నాన్నా! ఇక్కడ కూర్చుని చదువు" అన్నమాటలు వంటింట్లో కషాయం పెడుతూ వున్న ఇందిరకు వినిపించాయి. ఉన్నట్లుండి రాజన్నగారికి ఆయాసం యెక్కువైంది. మూల్గు వినిపిస్తూవుంది. ఇందిర వంటింట్లోనుండి పరుగెత్తుకొంటూ వచ్చి, "ఎలాగుంది, నాన్నా! డాక్టరును పిలుచుకు వస్తాను" "అంటూ, తమ్ముడిని జాగ్రత్తగా వుండమని చెప్పి, డాక్టరును తీసుకురావటానికి వెళ్ళింది, కొంచెం సేపటికి డాక్టరుతో సహా తిరిగి వచ్చింది.

డాక్టరు, రాజన్నగారిని పరీక్షించి ఒక ఇంజక్షన్ చేశారు. తిరిగి రేపు వస్తానని చెప్పి లేచారు.

డాక్టరును సాగనంపి ఇందిర తిరిగి వస్తూండగా మురళి, "నాన్నా" అంటూ పెద్ద కేకవేసి, ఏడుస్తూ వుండటం వినిపించింది. ఇంకెక్కడి నాన్న, వారు యీ లోకాన్ని విడిచివెళ్ళిపోయారు.....

విద్యావేత్తలు, విద్యార్థులు, యింకా అనేకమంది వారి అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఆ మరునాడు స్కూళ్ళకు, కాలేజీలకు ప్రభుత్వం సెలవును ప్రకటించింది. వారి మరణానికి విచారం ప్రకటిస్తూ అనేక చోట్లనుండి సంతాప సూచకమైన ఉత్తరాలు చాల వచ్చాయి. వారికి తుది ప్రజ్ఞావిశేషాలను ప్రశంసిస్తూ తెలుగు పత్రికలే కాకుండా, ఇంగ్లీషు పత్రికలు కూడ సంపాదకీయాలను వ్రాశాయి. భారతదేశమంతటా సంతాప సభలు జరిగాయి. అంతేగాదు-బర్మా మొదలైన సముద్రాంతర దేశాలలో కూడ జరిగినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి.

* * *

తెల్లవారుతూవుంది. స్టేషనులో రైలు వచ్చి నిలిచిన శబ్దం. ప్లాటు ఫారంమీద పానింజర్ల హడావిడి వినిపిస్తున్నది. వీధుల్లో సందడి ఏర్పడింది. గుడిగంటలు మ్రోగుతున్నాయి. స్త్రీలు మజాన బిందెలతో నీళ్ల తెస్తున్నారు. ఇందిర నెమ్మదిగా వంటగదిలోకివెళ్ళి పొయ్యి వెలిగించి, కాఫీ పెట్టింది. తరువాత, తమ్ముళ్ళను నిద్రనుండి లేపి, ముఖాలు కడిగించి కాఫీ ఇచ్చింది. పెరటిలోని మూత దగ్గరకుపోయి, స్నానం ముగించి కాఫీ త్రాగింది. అటు తరువాత వంటకు పూనుకొంది.

తొమ్మిది గంటలకు తమ్ముళ్ళిద్దరకు భోజనాలు పెట్టి, పుస్తకాల సంచులను ఇచ్చి బడికి పంపింది. చంటిదైన అరుణకు అన్నం తినిపించసాగింది. గుమ్మం దాటి అవతలకు వెళ్ళిన మురళి తిరిగి వెనక్కు వచ్చి ఇందిర యెదుట నిలిచాడు. అదిచూసిన ఇందిరకు స్కూలు జీతం కట్టవలసిన అవసరతేదీ గుర్తుకు వచ్చింది. లేచి ఇల్లోకి వెళ్ళింది. పర్సును తీసి చూస్తే, అందులో స్కూలు జీతానికిసరిపోయే మొత్తంమాత్రమే వుంది. ఆ సొమ్మును మురళికి ఇచ్చి పంపేసింది. ఇక పర్సులో మిగిలింది చిల్లరడబ్బులు మాత్రమే.

రాజన్నగారు యింత పేరు ప్రతిష్ఠలు సంపాదించినా వారు తమ జీవితకాలంలో పైనకవేసిన ఆస్తిపాస్తులు యేమీలేవు. ఉన్నంతవరకు ఆదినవారికి లేదనకుండా తమకు చేతనైనంతవరకు తోడ్పడుతూనే వచ్చారు. ఇటువంటి పరిస్థితులలో 'రేపు' యేమి కానున్నదో అగమ్యగోచరం. అయినా- ఇందిర చాల మనోధైర్యంగల మనిషి కావటంచేత 'రేపు' సంగతేమిటని విచారణకు దిగకుండానే చంటివానికి అన్నం తినిపించటం పూర్తిచేసి, ఇంటిచనులు చక్కబెట్టుకో సాగింది, చంటిది - అరుణ - అక్కడ చాపమీద కూర్చుంది బొమ్మల పుస్తకాన్ని తిరగవేస్తూంది. ఇంతలో పోస్టుమాన్ "ఉత్తరాలు" అన్నాడు. చంటిది "అక్కా!" అని కేకవేసింది ఇందిర బయటకువచ్చి ఉత్తరాలను అందుకొంది.

ఉత్తరాలను పరిశీలించి అవి యెక్కడనుండి వచ్చాయో తెలుసుకొంది - ఇందిర. ఆయనో రెండోమినహా, తక్కినవాటిని చింపి చదివింది, అవన్నీ రాజన్నగారి మరణానికి విచారంతెలియజేస్తూ వ్రాసిన సంతాప ఉత్తరాలే. వాటిని యితర ప్రాంతాలలోని రాజన్నగారి మిత్రులు వ్రాశారు. వాటిని చదవటం ముగించి, మిగిలిన రెండు పుత్తరాలలో ఒకదానిని చింపింది. దాన్ని యీ పట్టణంలోని ఒక పుస్తకాల ప్రచురణకర్త వ్రాశారు. అతడు రాజన్నగారి మరణానికి విచారం ప్రకటిస్తూ, కుటుంబ పోషణకంటూ ఇందిర పేర వేయి రూపాయలకు ఒక చెక్కును పంపారు. అతడు రాజన్నగారి దగ్గర ఆంధ్ర భాషను అభ్యసించారు. ఆంధ్ర సారస్వత ఔన్నత్యాన్ని గ్రహించారు. అయినా, అతడు తెంగిలి చేతో కాకిని తోలగొట్టిన పాపానపోలేదు. చాలనివారికి. అభివృద్ధినిరోధక రాజకీయాలుగల వ్యక్తి. ఇవన్నీ తెలిసినప్పటికి రాజన్న గారి అడ్డి కోర్కెను మన్నించి, తమ కర్తవ్యాన్ని గుర్తించి అతడికి తెలుగు భాషా పాండిత్యాన్ని పరిచయం చేశారు.

ఇందిరకు ఈ విషయాలు అన్నీ తెలుసు. అతడి చెక్కును తీసుకోగూడదనే నిర్ణయానికి వచ్చింది. తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ అతడికి ఒక ఉత్తరాన్నివ్రాస్తూ చెక్కునుకూడ అందులో పెట్టింది. వీధి చివరనున్న తపాలాపెట్టెలో దాన్ని పడేసి వచ్చింది. మిగిలిన ఉత్తరాన్ని చూసింది. వారు అద్దెకు వుంటూవున్న యింటి యజమాని విజయవాడనుండి వ్రాశారు. "ఇల్లు మాకు వెంటనే అవసరం కనుక కాళీచేయించండి!" అది ఆ పుత్తరంలోని సారాంశం. ఆమెకు తెలియకుండా ఆ పుత్తరం చేతిలో నుండి జారి అరుణ కూర్చునివున్న చాప మీద పడింది. "అక్కా, ఇదిగో!" అంటూ అరుణ తన ముద్దులొలికే మాటలతో ఉత్తరం వేపు చూపింది. కాని ఆ మాటలు ఇందిరకు వినిపించలేదు. తండ్రి పోటోను చూస్తూ అలాగే నిలుచుండి పోయింది. "అమ్మా, విచారించకు! నీవు యింకా ఎన్నో కష్టాలను అనుభవించాల్సి వుంటుందని నాకు తెలుసు. నీ జీవితంలో ఎదుర్కోవలసిన మొదటి దెబ్బ ఇది. అయినా పరవాలేదు. నీవు జీవితాన్ని ఆదర్శప్రాయంగా ముందుకు సాగించగలవు. ధైర్యంగా వుండు తల్లీ!" అంటూ తండ్రి ఓదారుస్తున్నట్లు ఆమె భావించింది.

2

అరుణ చాపమీద అనుకొంటూనే నిద్రపోయింది. మురళీ, తులసీ సాయంత్రానికి గాని యింటికి తిరిగిరారు, బడి చాల దూరం. కనుక మధ్యాహ్నం భోజనాన్ని తమ వెంట తీసుకొనివెళ్తారు.

ఇందిర తలుపులు గడియవేసి, తండ్రి ఉపయోగించుకొనే గదిలోనికి వెళ్ళింది. ఆ గదంతా దుమ్ముకొట్టివుంది. అద్దాలబీరువాల్లో పుస్తకాలు వున్నాయి, రాజన్నగారు తమ సంపాదనలోని యెక్కువ భాగాన్ని పుస్తకాలను కొనడానికే వినియోగించారు. టేబులు మీద వారు ఉపయోగించే నల్లని పాంటెన్ పెన్నువుంది. ఒక ప్రక్క తెల్లకాగితాల దొంతర అలాగేవుంది. ఉపయోగపడని తెల్లపుత్తరాలు అలాగే వున్నాయి. ఇవన్నిటినీ చూసినప్పటికి ఇందిర కండ్లు చెమ్మగిల్లాయి.

రాజన్నగారు ఆసారమైన పేరుప్రతిష్ఠలను గడించారు. అయితే - అవి గొప్పవన్నీ కాపాడగలవు కాని, కడుపు నింపగలవా? అందుచేత పిల్లలకు కనీసం హైస్కూలు విద్యనైనా చెప్పించాలి. రెండోపేపు బాగా కాకపోయినా, కనీసం పస్తులు పడకుండా జీవించగలగాలి. జీవించాలంటే ఆమె ఏదో ఒక ఉద్యోగం చేయాలి. అందుకు ఆమె తప్పక ప్రయత్నించాలి కూడ.

తండ్రిగారికి ప్రావిడెంటు ఫండు వుంది. అయితే అది అప్పుడేచేతికిరాదు. రావటానికి కొంతకాలం పడుతుంది. ఉద్యోగం సంపాదించుకొనే వరకు తిండి సమస్య ఒకటి యెదురైంది. చిల్లర డబ్బులు మినహా ఆమె దగ్గర పరేమీలేవు. ఇంటి అద్దెకు నెలకు మన్నయి రూపాయల చొప్పున అయిదు నెలల బాకీ చెల్లించాలి. లేకపోతే మర్యాద వుండదు. ఈ పరిస్థితులలో అంత హెచ్చు అద్దెను యిచ్చుకుంటూ అక్కడ ఉండటం అసాధ్యం. తక్కువ అద్దెకు దొరికే మరో యింటికి మారాలి. చిన్న యిల్లుగాని. గదిగాని తీసుకొందాం అంటే తండ్రిగారి సామానులు, పుస్తకాల నీడవాలు ఎక్కడ పెట్టడం?

రాజన్నగారి పుస్తకాలను అచ్చువేసిన ప్రచురణకర్త రేపు మాపని త్రిప్పుచేగాని యింతవరకు డబ్బు చెల్లించలేదు. అయినా, అతన్నొకసారి హెచ్చరిక చేయాలనికొంది. అందుచేత బయటకు వెళ్ళటం అవసరం. ఒకసారి వెళ్ళినా, చీకటి పడకుండానే యింటికి తిరిగి వచ్చేయాలి. అంతవరకు చంటిదాన్ని యెక్కడ వుంచటం? అరుణను మంగయ్య తాతకు అప్పగించాలి, తాళాలు అతడిచేతికి యిస్తే పిల్లలు బడినుండి యింటికి తిరిగిరాగానే వాటిని వారికి అందచేస్తారు. అరుణకు ఆ కథా యీ కథా చెప్పి నమ్మదాయించగలడు.

ఇందిర సాయంత్రం మూడు గంటలకే బయలుదేరటానికి నిశ్చయించుకొంది. బొట్టిలోకి వెళ్ళి, నూతిదగ్గర ముఖాన్ని కడుగుకొంది. చీర విప్పి మరో చీరను మార్చుకొంది. అద్దం ముందుకు పోయినిల్చి, తలకు నూనె రాసి దువ్వుకొంది. ఆమె తల మడిని విప్పినప్పుడు ఆ శిరోజాలు పిక్కల వరకు వ్రేలాడాయి. ఆ పొడుగాటి, నల్లటి కురులను చూచి మంగయ్యతాత మనసులాలు పార్వతికి అనూయ యేర్పడింది. పార్వతిని ఎలుకతోక లాంటి జడ.

ఇందిర కుంకుమ భరణిదీసి బొట్టుపెట్టుకొంది. ఆమె ఎర్రకలువల రంగు ముఖానికి ఆ బొట్టు యెంతో అందంగా వుంది. ఆ నల్లటి కనుబొమ్మలు, చారదేసిన కన్నులు, పొడుగాటి ముక్కు ఆమె అందానికి మరింత మెరుగును పెట్టాయి. బొట్టుగానున్న ఆమె చేతులకు ఆనల్లటిగాజులు యెంతోముద్దులిగా వున్నాయి.

"అక్కా! అక్కా! నాకూబొట్టుపెత్తవూ." అంటూ అప్పుడే నిద్రనుండిలేచిన అరుణ, తప్పటడుగులు వేసుకుంటూ అక్కడికి వచ్చింది. ఇందిర అరుణను యెత్తుకొని ముద్దుపెట్టి తిరిగి క్రిందకు దించేసింది.

పెట్టెలో నుండి తన రెండు బంగారపు గాజులనుదీసి అట్టపెట్టెలో భద్రపర్చింది. ఆ గాజులను అమ్మేసి వచ్చిన డబ్బుతో యింటిఅద్దెబాయి చెల్లించి మరోయింటికి అడ్వాన్సు కట్టాలి. అందుకనే ఆమె గాజులను బయటకుదీసింది. ఇంటికి తాళాలువేసి, అరుణను వంకను వేసుకొని మంగయ్యతాతయింటికి వెళ్ళింది. మంగయ్యతాత యిల్లు ఆ యింటికి యెదురుగా రెండిండ్లకు అవతల కుడిచేతివేపున వుంది. అతడు ఫిడేలు నిసాయి, కొయకు రెండవ ప్రపంచ యుద్ధంలో వదిలిపోయారు. కోడలు - పార్వతిని ప్రసవించి చనిపోయింది. ఇక ఆ యింటిలో మిగిలింది మంగయ్య తాత, అతడి భార్య, పార్వతి మాత్రమే, రాజన్నగారి కుటుంబం అంటే మంగయ్య తాతకు చాల అభిమానం.

మంగయ్య తాత వారి యింటి అరుగు మీద కూర్చుండి మహాభాగవతాన్ని చదువుకొంటున్నాడు. ఇంటి తలుపు తెరచే వుంది. లోపల పార్వతి, ఆమె అవ్వ మాట్లాడుకొంటున్నారు. పార్వతి ఇందిరకు స్నేహితురాలు, ఆమె ఇందికంటె ఒకటి రెండేండ్లు చిన్నది. ఇందిర రావటంచూసిన పార్వతి, "ఇందిరా, ఒకసారి యిటురా! ఎక్కడికి బయలుదేరావు?" అంటూ అడిగింది.

ఇందిర తాను యెక్కడకు, యెందుకు బయలుదేరింది సిగ్గువిడిచి చెప్పేయాలనుకొంది. అయితే, మాటరాలేదు. "ఇందిరా ఒకసారి రాకూడదా యేమిటి?" అంటూ పార్వతి తిరిగి నిలిచింది. ఎంతో కష్టంమీద ఇందిర, "ఇప్పుడు కాదు - మళ్లీవస్తానులే" అంటూ అరుణను మంగయ్యతాతకు అప్పగించి "తాతా! నేను అలా బయటకు వెళ్ళివస్తాను, అంతవరకు పాపనుచూస్తూ వుండు. తమ్ముళ్ళరాగానే, యీ తాళాలు వారికి యిచ్చేయి." అంటూ తాళాలను అందించి, చంటిదానివేపుచూసి, "పాపా! తాతదగ్గరవుండమ్మా! నేనిప్పుడే వచ్చేస్తాను. తాతనీకు కాకి. నక్కా కథ చెప్పుతాడంట కదూ?" అంది. అరుణ మారాం చేసింది. ఎలాగో నచ్చచెప్పి, బుజ్జగించి బయటదేరింది రోడ్డుమీద సిటీబస్సును యెక్కేందుకు.

రెండో నెంబరు బస్సువచ్చింది. బస్సు కండక్టరు ఇందిరను చూడగానే, "రా, అమ్మా! రా! ఎక్కండి." అంటూ ఆదరంగా పిలిచాడు. కండక్టరుకు రాజన్నగారు బాగా తెలుసు, వారంటేనూ, వారి కుటుంబమంటేనూ అతడికి చాల అభిమానం. ఇందిర బస్సును యెక్కి కాలేజికి వెళ్ళింది. అక్కడ అధికార్లతో తండ్రి ప్రావిడెంటుసంబంధ విషయమై మాట్లాడింది. వారు త్వరలోనే వచ్చే యేర్పాట్లు చేస్తామని చెప్పారు. అక్కడనుండి ఇందిర బళారుకు కాలినడకను బయలుదేరింది. బస్సు ఛార్జికి డబ్బులు పోగా యిక ఆమె దగ్గర మిగిలినవి ఐదు ఆణాలు మాత్రమే.

బజారు చాల రద్దీగా వుంది. అసలే ఇరుకైన రోడ్లు. దానితోబాటు అది సాయంత్రవేళ. ఆమె తిన్నగా పుస్తకాల వ్యాపారి రంగయ్యకొట్టుకు వెళ్ళింది. ఆమెను చూడగానే రంగయ్య, "చెల్లాయ్, ఇంతదూరం ఎందుకు వచ్చావమ్మా! నేనే డబ్బు పంపేవాడినికదా." అంటూ పలుకరించాడు లేని ఆప్యాయతను వలకబోస్తూ.

"ఇదేనా మర్యాద? ఇంతవరకు చిల్లిగవ్వ కూడ యివ్వలేదు, నీలాంటివాడు యిచ్చే రాయల్టీమీద ఆధారపడితే వారి బ్రతుకులు నస్తులే. నాన్నగారు బ్రతికున్నంతకాలం యివ్వలేదు. ఇక నీవు అంత సులభంగా నాకు యిస్తావనే ఆశకూడలేదు. డబ్బు యివ్వకపోతే నేను కోర్టుకు వెళ్ళవలసి వస్తుంది. జాగ్రత్త!" అంటూ ఇందిర అక్కడ గుమికూడిన జనం మధ్యనే విలబడి డబాయించి నాలుగు తిట్టింది. రంగయ్య బదులుకు యెదురు చూడకుండానే ఆమె అక్కడ నుండి తిన్నగా బంగారపు కొట్లవేపు వెళ్ళింది.

పరిచయస్థుడైన వ్యాపారి దగ్గరకువెళ్ళి, తనతో తీసుకొనివచ్చిన రెండు గాజులను అతడి చేతులలో పెట్టింది. అతడు చూకం వేసి, రావలసిన మొత్తాన్ని ఆమె చేతిలో పెట్టాడు. ఆ సొమ్ముతో ఇందిర ఇన్నీసుపేటవేపు బయలుదేరింది. అక్కడ తన తండ్రికి సన్నిహితుడైన మిత్రుడొకాయన మంచి హోదాగల ఉద్యోగంలో వున్నారు. ఆయనతో తన విషయం చెప్పి, ఉద్యోగం గురించి ప్రయత్నించవలసిందిగా కోరాలనుకొంది. అక్కడవివారిస్తే, ఆయన గ్రామంలో లేదని రెండు మూడు రోజులకు గాని తిరిగి రాడని అక్కడ వున్నవారు తెలియజేశారు. ఆయన తిరిగి వచ్చినతర్వాతనే కల్సుకోవాలని నిర్ణయించుకొంది - ఇందిర.

గాజు లమ్మిన డబ్బునుండి యింటి అద్దె బకాయి తీర్చేసి, మరో యింటికి అడ్వాన్సు కేటాయించి. మిగిలిన డబ్బుతో ఉద్యోగం దొరికేవరకు కుటుంబాన్ని యీడ్చేవిధంగా యీర్పాటులనుకొంది.

ఇందిర ప్రస్తుతం వుంటూవున్న యిల్లు రాజమండ్రిరైల్వేస్టేషన్‌కు వర్లాంసదూరంలో వుంది. పట్టణంలోకంటె యీ ప్రాంతంలో యింటి అద్దెలు తక్కువ. అక్కడికి సమీపంలో రైల్వే పనివారల కాలనీవుంది. ఆమె వుంటూవున్న పేటలో హెచ్చుభాగం ఐ. ఎల్. టి. డి. పుగాకు కంపెనీ మీద, ఇతర కూలీ పనిమీదఆధారపడి జీవించేవారే, అందుచేత టౌనులో కంటె ఆ సమీపంలోనే చౌకగా ఏదో ఒక యింటిని అద్దెకుతీసుకోవాలని ఇందిర ఒక నిశ్చయానికి వచ్చింది. ఇప్పుడు ఆ ప్రాంతాలలో గూడ ఇండ్లఅద్దెలు పెరిగాయి. రైల్వే ఉద్యోగస్థులకు అవసరమైన ఇండ్లు కాలనీలో లేక పోవటంచేత, వారిలో చాలమంది యీ పేటలోనే అద్దెకు వుంటున్నారు. అందుచేత ఇండ్ల గిరాకీచాలా వుంది.

ఇందిర తిరిగి వచ్చేటప్పటికి పొద్దు గ్రుంకు సాగింది. ఇంటి దగ్గరకు వెళ్ళేటప్పటికి అక్కడ చాలామంది గుమిగూడివున్నారు. మంగయ్య తాత విచారంతోనిలబడివున్నారు. ఆ గుంపును అదీ తన ఇంటిదగ్గర చూడగానే ఆమెకు అత్యత ఎక్కువైంది. గబగబానడుస్తూ గుంపు దగ్గరకు వచ్చింది., మంగయ్యతాత, "అబ్బాయి బదిలోని చెడ్డెక్కి క్రిందపడ్డాడట. నెయ్యి విరిగింది. పిల్లలు యింటికి తీసుకొని వచ్చారు." అన్నాడు.

ఇందిరకు కష్టి దీక్షలు కష్టాలు, మంచుకు అనుగు వేయలేక పోయింది.

[సశేషం]

మనం కంటున్న కలలు

— "తుల"

ఓట్లకోసం,
కాట్లాడుకొని,
లాఠీ దెబ్బలకై,
కాడీలను
అద్దెకు తెచ్చేసీమలో
ప్రజాక్షేమం కలలు కంటున్నాం!

ఆదర్శాలు లేక,
అవసరం కొద్దీ,
పార్టీలను,
పల్టాయించే
(వ) నాయకుల చేతుల్లో
ప్రజారాజ్యం కలలు కంటున్నాం!

ఓటరు మాట,
ఖాతరు చేయక,
డబ్బిచ్చి, దళారీలను ప్రోగుచేసి;
ఓటకొనే రాజ్యంలో
రామరాజ్యం కలలు కంటున్నాం!

కాకిని కాక,
అన్నందుకు,
కేకలువేసి,
కొడీలు
రాళ్ల రువ్వే సీమలో
స్వాతంత్ర్యం కలలు కంటున్నాం

అందరిని,
హాహాకారాల పాలుచేసి;
కొందరి కోసం,
స్వరాజ్యం నిర్మిస్తున్నాం.

కుసుమ కోమలి

— పి. యల్. మోహన్

గుమాస్తా

శ్రీమతి అడవికొలను పార్వతి

ఆ సాయంత్రంయెంతో ఉత్సాహంగా కమలమ్మగారింటికి వెళ్ళింది పేరంటానికి విమల. కాని ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు బోలెడు విషాదాన్ని మూటకట్టుకునివచ్చింది.

పేరంటంలో జరిగిన సంఘటనలు తల్చుకున్నకొద్దీ విమల కంటి వెంట నీళ్లధారాపాతంగా కారసాగాయి. తన మగడు గుమాస్తా ఉద్యోగం చేస్తున్నంత మాత్రాన తనకి కవ్వల దుద్దులు, ఖరీదైన పట్టుచీరలు వుండకూడదా? తాను ఆధునికంగా అలంకరించుకో కూడదా? "గుమాస్తా, గుమాస్తా" అన్న పదం ఏ భాషలోంచి పుట్టిందో తెలియదుగాని గుమాస్తా అంటే అందరికీ లోకువన్న విషయాతనాడు బాగా తెల్సింది అనుకుంది విమల. ఆనాడు పేరంటంలో తనకి జరిగిన అవమానం దహించి వేస్తుందగా కుమిలిపోసాగింది విమల పక్కమీద పడుకుని.

విమల అందమైనదేకాక మంచి "పెర్సనాలిటీ" (హుందాగా) వుంటుంది. దానికి తోడు ఆమె కట్టే ఖరీదైనచీరలు, చెవులనున్న కవ్వల దుద్దులు, మెడలో ముత్యాల నెక్లెసు ఓ చేతికున్న వాచీ రెండో చేతికున్న ఆరడజను బంగారు గాజులుచూసి ఆమెను అందరూ గొప్ప ఉద్యోగస్తుడి భార్యేలేక యే గొప్పఉద్యోగినో అనుకుంటారు. ఆమె అత్తింటి పుట్టింటి వారు కాస్త కలిగిన వారవటం నుంచి విమలకి నగలు చీరలు అమిరాయి, ఆనాడు పేరంటంలో విమల అడుగు పెట్టగానే అమ్మలక్కల అందరి దృష్టులు ఒక్క నిమిషం విమలమీదే పడ్డాయి. పది పూరు కోలేదామాపులు! ఆమె యెంత గొప్పవారి కాలూకో, తెలుసు కోవాలనుకున్నారు. అందులో అభిరికొకామె తెగింది. విమలని "మీ వారికేం పనండి"అని అడగనే అడిగింది. "విమల పలానా ఆఫీసులో మా వారికిపని" అని నెమ్మదిగా చెప్పింది. అక్కడితో ఆమె వూరుకుంటాలేదు. "ఆ ఆఫీసులో మీ వారు ఆఫీసరుగారా? అని అడిగింది."

విమల ఆ ప్రశ్న వినీ వినవడనట్టుగా మొహం అటువేసి తిరుగాడ సాగింది.

అప్పుడు అక్కడికివచ్చి కూచున్న రంగమ్మగారు "ఆమెభర్త మా ఆఫీసులోనే మావారికింద గుమాస్తాగా వుంటున్నారండి" అంది గర్వంగా.

గుమాస్తా భార్య యెంత హోదుగావుంది అని నలుగురమ్మలక్కలు చెవులు కొరుక్కోవడం విమల గమనించనే గమనించింది. కాని అంతటితో ఆ సంభాషణ ఆగలేదు. విమల అందాన్నీ, ఆమె నగలని, చీరలని, చూసి ఉర్రూతపడే ఆమె పక్కింటి సూర్యాకాంతం, యెవరినో వుద్దేశించి అన్నట్టుగా విమల మీద తన వాక్బాణాలని కురిపించింది ఇలా:

"నిజంగా మన రంగమ్మగారు. ఆఫీసరుగారి భార్యా అండి! కాని ఎంత నిరాడంబరంగా వుంటారు! ఎంత నమ్రత. హుళ్ళాఫెళ్ళూపుంటూ చూసినచీరల్లా, చూసిననగల్లా కొంటారనుకుంటారేమిటి? యెప్పుడూ సాదా నేత చీరలు మెడలో ఒంటిపేట గొలుసు, చేతికి రెండుజతల గాజులతోనే వుంటారు. తల్చుకుంటె ఆమెకి నగల కొదువేమిటి? కాని ఆలా నిరాడంబరంగానే వుండడంలో మర్యాద అని ఆమె భావన. నిండుకుండ యెప్పుడూ తొణకదుకదండి. ఈ రోజుల్లో కొంతమంది మగాళ్లు చేసేవి యెంత చిన్న ఉద్యోగాలైనా వారి భార్యల మెడలో మటుకు ఖరీదైన నగలు, వంటిన ఖరీదైన చీరలూ వుంటాయి. మరి అన్యాయ సంపాదనపుండే వుండవాలెండి" అంది చేతులు తిప్పుకుంటూ. ఆ మాటలకి రంగమ్మగారు హుందాగా నవ్వారు.

నీ సంగతిదా అన్నట్టు అమ్మలక్కల చూపులు విమలని హేళనగా చూశాయి. ఎవరినీ ఏమీ అనలేని అసహాయస్థితిలో తలనొప్పి వంకపెట్టి విమల త్వరాగా ఇంటికి చేరుకుంది. సంధ్య వాలుతోంది కనుదీపకట్లు ముసురుకుంటున్నాయి. విమలకి లేచి వంట ప్రయత్నం చెయ్యబుద్ధిపుట్టలేదు. లైటుకూడా వేయకుండానే శూన్యంలోకి చూస్తూకూచుంది.

"ఇంట్లో ఎవరూ లేరేమిటర్రా దీపం అయినా వేసారుకాదూ" అంటూ శారదమ్మగారు ప్రవేశించారు. మంచం మీదకూచున్న విమలని గుర్తుంచారు. లైటు వేశారు. లైటు వెలుగులో విమల ముఖంమీద కన్నీటి వారికలు ఆమె గుర్తించారు. విమల దీనవదనం కాంచారు. జరిగిన సంగతి ఆమె చూచారు.

విమల దుఃఖం ఆప్యాయంమీద చేయిచేసి కట్టారు. "ఆ పేరంటంలోని సంఘటనకిలా బాధపడుతూకూచున్నావా? రా! వెర్రిపిలా! లేచి ముందర కుంపటి రాజెయ్యి, అన్నం ఎసరు పడేద్దాం" అని అంటూ ఆమెని లేవదీశారు.

విమల దుఃఖ కంఠంతో "నిన్నరుగా ఆ సూర్యాకాంతం మాటలు" అంది. వినడమే కాదమ్మా! నేను స్వయంగా ఇలాంటి మాటల వల్ల బాధ అనుభవించిన దాన్నే కాని అయితే సూర్యాకాంతం లాంటి వారిని తెక్కచెయ్యడం మానేశానండి" శారదమ్మగారు.

విమల కుంపటంటించడం పూర్తిచేసింది. బొగ్గులు కణకణ మండుతున్నాయి. అన్నం ఎసరు పడేసింది. "కత్తిపీట ఇలాతేమ్మా" నేను తరుగుతా నీ వంకాయలు అంటూ, శారదమ్మగారు కత్తిపీట ముందు కూచున్నారు.

"అబ్బాయి! ఆఫీసునుంచి వచ్చే వేళయినట్టుంది. కాస్త అమృతం కుతకుతని కడుక్కుని బట్టుపెట్టుకురా అమ్మా! అన్నారు" శారదమ్మగారు. "నా ముఖానికి పౌడరు పూశాను. గుమాస్తాల పెళ్ళాల అందం సొగసు అందరికీ కంటగింపేగా అంది" విమల గత సంఘటన వలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ.

శారదమ్మగారు చిరునవ్వుతో, మందలించారు విమలని. "ఆ మాటలు మర్చిపోమని చెప్పానా అంటూ" ఇంకా శారదమ్మగారిలా అన్నార

"నిర్దోషి"లో రామారావు, సావిత్రి

పురాతన చలన చిత్రాలయంలో 200 ఫిల్ములు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

భారతీయ పురాతన చలనచిత్రాలయంలో భద్రపరచే నిమిత్తం 10 వీడియోఫిల్ములతో సహా మొత్తం 101 ఫిల్ములు, 200 విడి ఫిల్ములు 740 ఫిల్ములపై వచ్చిన పుస్తకాలు, 87 రికార్డులు సేకరించడం జరిగింది. గత సంవత్సరం ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి డిసెంబరు 31 వ తేదీవరకు దాదాపు 70 క్రొత్తఫిల్ములు సేకరించారు.

మూకీల కాలంనుంచి ఇప్పటివరకు చలనచిత్ర రంగంలో వచ్చిన పరిణామాలను, నాటించిన అభివృద్ధిని వివరించే ఫిల్ములు, ఇతర సాధన సామగ్రులన్నీ సేకరించేందుకు కృషి జరుగుచున్నది. ఇది 1964 ఫిబ్రవరిలో నెలకొల్పబడింది పారిస్‌లోని అంతర్జాతీయ పురాతన చలన చిత్రాలయాల సమాఖ్యలో దీనికి సభ్యత్వం ఉన్నది. ఇందు మూలంగా మార్పిడి పద్ధతిమీద విదేశాల నుంచి అతిముఖ్యమైన ఫిల్ములు, చలన చిత్ర నిర్మాణం మొదలైన విషయాలపై పుస్తకాలు సేకరించడానికి వీలుకలిగింది. భారత జాతీయ పురాతన చలన చిత్రాలయం తాలూకు సలహా సంఘ సమావేశం లేడీమో, సమాచారశాఖ కార్యదర్శి శ్రీ అశోక మిత్రా అధ్యక్షతక్రింద ఈ నెల 11 న జరిగింది.

భారత దేశంలో 'బైనైట్' చిత్రాల బహిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

సభ్యత లోపించి, ప్రజాభిరుచులకు అనుకూలంగా లేవన్న కారణంపై భారతప్రభుత్వం ఈ రెండు ఇంగ్లీషు చిత్రాలను ప్రదర్శనకు నిషేధించింది. నిషేధపు ఉత్తర్వు వెంటనే అమలులోకి వచ్చింది. చిత్రాల పేర్లు.

అమెరికా బైనైట్, యూనివర్స్ బైనైట్, ఓరియంట్ బైనైట్, ఇనుసాఫ్ ది వరల్డ్, పారిస్ షాంపేన్, టోకియో బైనైట్, కోపాకా బానా ప్యాలెస్, స్వీట్ నైట్స్, వరల్డ్ బైనైట్.

పురాతన చలన చిత్రాలయంలో 200 ఫిల్ములు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19

భారతీయ పురాతన చలనచిత్రాలయంలో భద్రపరచే నిమిత్తం 10 వీడియోఫిల్ములతో సహా మొత్తం 101 ఫిల్ములు, 200 విడి ఫిల్ములు 740 ఫిల్ములపై వచ్చిన పుస్తకాలు, 87 రికార్డులు సేకరించడం జరిగింది. గత సంవత్సరం ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి డిసెంబరు 31 వ తేదీవరకు దాదాపు 70 క్రొత్తఫిల్ములు సేకరించారు.

మూకీల కాలంనుంచి ఇప్పటివరకు చలనచిత్ర రంగంలో వచ్చిన పరిణామాలను, నాటించిన అభివృద్ధిని వివరించే ఫిల్ములు, ఇతర సాధన సామగ్రులన్నీ సేకరించేందుకు కృషి జరుగుచున్నది. ఇది 1964 ఫిబ్రవరిలో నెలకొల్పబడింది పారిస్‌లోని అంతర్జాతీయ పురాతన చలన చిత్రాలయాల సమాఖ్యలో దీనికి సభ్యత్వం ఉన్నది. ఇందు మూలంగా మార్పిడి పద్ధతిమీద విదేశాల నుంచి అతిముఖ్యమైన ఫిల్ములు, చలన చిత్ర నిర్మాణం మొదలైన విషయాలపై పుస్తకాలు సేకరించడానికి వీలుకలిగింది. భారత జాతీయ పురాతన చలన చిత్రాలయం తాలూకు సలహా సంఘ సమావేశం లేడీమో, సమాచారశాఖ కార్యదర్శి శ్రీ అశోక మిత్రా అధ్యక్షతక్రింద ఈ నెల 11 న జరిగింది.

ముకుల్ పిక్చర్స్‌వారి 'అకల్‌మంద్' లో కిశోర్‌కుమార్, సోనియాసాహని.

శ్రీ దేవీ ప్రొడక్షన్స్ "భువనసుందరి కథ"

శ్రీ దేవీ ప్రొడక్షన్స్ పతాకం క్రింద నిర్మింపబడుతోన్న "భువనసుందరి కథ" చిత్రం 1967 ఏప్రిల్ 7 వ తేదీన విడుదలకు సిద్ధమవుతోంది. ('పరమానందయ్య శిష్యుల కథ' లోగడ 1966 ఏప్రిల్ 7న విడుదల అయింది) ఇటీవల కైలాస కోన అనే యాత్రిక ప్రదేశంలో ఆవుట్‌డోర్ షూటింగులు జరిగాయి ఈ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావునటనీనహాస్య పోకడలతో ఉంటుంది. ఈ జానపద చిత్రంలో - కృష్ణకుమారి వాణిశ్రీ, జయశ్రీ, ఛాయాదేవి, సరిత, మిక్కిలినేని, ముక్కామల, సత్యనారాయణ, రూపాకళ, ఉదయకుమార్ ప్రభృతులు ప్రధానపాత్రలు ధరిస్తున్నారు. ఇప్పటికి 6 పాటలు, 6 వద్యాలు చిత్రీకరణ అయింది. మార్చినెల 6 నుంచి 10 వ తేదీవరకు జరుగు షూటింగ్‌లో పాల్గొని అవుతుంది.

మాటలు: పి. ఎల్. ఎన్. ఆచార్య. సంగీతం: మంటపాల, చాయ: సి. నాగేశ్వరరావు, స్క్రీన్‌ప్లే అండ్ దర్శకత్వం: సి. పుల్లయ్య నిర్మాత, లోట నుబ్బారావు.

బి. సరోజ వివాహం

నటి బి. సరోజాదేవి వివాహం వచ్చే మార్చి 1 వ తేదీన శ్రీ హర్ష అనే ఒక ఎలెక్ట్రికల్ ఇంజనీరుతో జరుగుతుంది.

వరుడు బెంగుళూరులోని భారత్ ఎలక్ట్రికల్స్‌లో ఉద్యోగి.

వివాహం బెంగుళూరులోని ఉడ్‌లాండ్స్ హోటల్‌లో జరుగుతుంది.

మార్చి 5 న మద్రాసు ఉడ్‌లాండ్స్‌లో రిసెప్షన్ వుంటుంది.

సినిమా

ఉత్తమ చలనచిత్రాలు

విజయవాడ ఫిలింక్రిటిక్స్ అసోసిఏషన్ అభిప్రాయాలు

విజయవాడ ఫిబ్రవరి 16

విజయవాడ ఫిలింక్రిటిక్స్ అసోసియేషన్ వారి సర్వసభ్యసమావేశం ఈ మధ్య కార్యాలయంలో జరిగింది. 1966 సంవత్సరానికి గాను ఉత్తమంగా క్రింది వారిని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఉత్తమ చిత్రం: ఎల్లాటి యుద్ధం. ఉత్తమ దర్శకుడు: శ్రీ జి. రామినీడు. ఉత్తమనటుడు: శ్రీ యన్. టి రామారావు. ఉత్తమనటి: కుమారి కృష్ణకుమారి ఉత్తమ సహాయనటుడు: శ్రీ యన్, వి. రంగారావు. ఉత్తమ సహాయనటి: కుమారి వానంతి. ఉత్తమ హాస్యనటుడు శ్రీ పద్మనాభం. ఉత్తమ బాలనటి: దేవి పద్మిని ఉత్తమ సంభాషణ రచయిత: శ్రీ డి. వి. నరసరాజు. ఉత్తమ సంగీత దర్శకుడు: శ్రీ పెంచ్యాల నాగేశ్వరరావు ఉత్తమ నేపథ్య గాయకుడు: శ్రీ పి. బి. శ్రీనివాస్ ఉత్తమ నేపథ్య గాయకి: శ్రీమతి యస్. జానకి

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అజ్జూరి శరత్‌బాబు ప్రసంగిస్తూ భారతీయ సంస్కృతిని ఉత్తమంగా ప్రతిబింబించే మేటి చిత్రాలు "బొబ్బిలి యుద్ధం" "ఎల్లాటి యుద్ధం" వంటి వాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవార్డులలో జరిగిన అన్యాయాలను వివరిస్తూ, ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఫిలింక్రిటిక్స్ కర్తవ్యాన్ని ఉద్బోధించారు. తెలుగునాట మరో సత్యజిత్‌రాయ్‌గా పిలవబడిన శ్రీ జి. రామినీడు వంశానను సరించి మిగిలిన దర్శకులందరూ చిత్రాలను తీయటానికి నడుం బిగించినందే "మాట" తరగతి చిత్రాలు నమనిపోయి తెలుగు చిత్రాలుకూడా అంతర్జాతీయ రంగంలో కళాత్మకంగా ప్రగతికెక్కగలవని అన్నారు. కార్యదర్శి శ్రీ రఘువీర్ వందనసమర్పణ చేశారు.

'మా వదిన' లో మాస్టర్‌బాబు, కృష్ణకుమారి.

హైద్రాబాద్‌లో 'కాబూలీవాలా'

గుంటూరు నటరాజ ఆర్ట్ థియేటర్ వారిచే

హైద్రాబాద్, ఫిబ్రవరి 15

ప్రజలలో నాటకాభిరుచిని పెంపొందించి సువ్యవస్థితమైన ప్రేక్షక మండలిని పెంపొందించే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘంవారు జనవరిలో ప్రారంభించిన నెలవారీ ఘటక కార్యక్రమం క్రింద రవీంద్ర భారతిలో ఫిబ్రవరి పదకొండవ తేదీన గుంటూరు నటరాజ ఆర్ట్ థియేటర్ వారు "కాబూలీవాలా" నాటకం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలోవున్న ప్రత్యేకత ఏమంటే ప్రేక్షకులందరూ నాటకాభి మానం గలవారై వుండి ముందుగా టైకం చెల్లించి సభ్యులుగా చేరిన వారే. లేదా టిక్కెట్లు కొనుక్కుని వచ్చిన వారే కావడం.

విశ్వకవి రవీంద్రుని లఘుకథ ఆధారంగా శ్రీ రాంచీ ఈ నాటకాన్ని రచించారు. నాటక ప్రదర్శన కాలం పెంచడం కోసం ప్రయత్నించడంవల్ల కథ కొన్ని సన్నివేశాలలో చాలా నెమ్మదిగా ముందుగు సాగినప్పటికీ నటీనటులు సమర్థులైనవారు కావడంచేత ప్రదర్శనను ఉత్సాహంతో తిలకించారు.

శ్రీ రామచంద్రరావు నటన ప్రేక్షకుల హృదయాలను కదిలించివేసింది. పాలీనా బి. ఉమ బాలా చదువుకూడా నటించి అందరి మన్నన లందుకుంది. శ్రీయుతులు రంగారావు, శ్రీనివాసరావు, నరసింహం, శాస్త్రి, శ్రీమతి సీతాంత, కుమారి హైమ, కుమారి రజనిహూడా దక్కని నటు లనిపించుకున్నారు. శ్రీ రామారావు కూర్చిన నేపథ్య సంగీతం శ్రావ్యంగా వుంది.

ద్రౌపదీ వస్త్రాపహరణం

శ్రీ మారుతీ ప్రొడక్షన్సు, మద్రాసువారు జనవరి 27వ తేదీన విజయాగార్డెన్సులో వారు నిర్మిస్తున్న "ద్రౌపదీ వస్త్రాపహరణం" చిత్రానికి 2 పాటలు రికార్డు చేశారు. సంగీత దర్శకుడు: టి. వి. రాజు. నిర్మాత: రావు కోటేశ్వరరావు దర్శకుడు: బాబూభాయిమిస్త్రీ సహదర్శకుడు: కె. నరసి. హీరోవు, రచయిత గద్దిట వెంకట్రావు.

మారుతీ ప్రొడక్షన్స్

విజయవాడ వాస్తవ్యులు శ్రీ సి. లక్ష్మణరావు కృష్ణకుమారి సోదరుడు శ్రీ కేకుమళ్ళ రామయ్యతో చేరి శ్రీ మారుతి పిక్చర్సు అనే చిత్ర నిర్మాణసంస్థను నెలకొల్పి ఒక సాంఘిక చిత్రం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ కె. ప్రత్యేగాత్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఫిబ్రవరి నెలలో షూటింగు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

విజయవాడ విజయటాకీస్‌లో సత్యజిత్ చిత్రాలు

విజయవాడ శ్రీ విజయా టాకీస్‌లో శ్రీ సత్యజిత్‌రాయ్ నిర్మించిన "రా పురుష్", "మహా పురుష్" అను రెండు (హిందీ) చిత్రములను 19-2-67 ఆదివారం ఉదయము 9-30 గంటలకు ప్రదర్శిస్తారు. (ఉదయం ఆటమాత్రమే) ప్రవేశం: మామూలు రేట్లు.

హిందీ చిత్రాలు

ఏరౌండ్ ది వరల్డ్

దర్శక నిర్మాత వచ్చి సీయ సంస్థ వచ్చి ప్రొడక్షన్స్ పతాకం క్రింద టెక్నికలర్ 70 మిల్లిమీటర్‌లో రాజ్‌శ్రీ, రాజ్‌కపూర్, అమిత, గుర్బదీప్‌సింగ్, ప్రాణ్, ఓంప్రకాష్, రాజ్‌మెహరా, లక్ష్మీ ఆర్యలతో నిర్మించిన హిందీ చిత్రం 'ఏరౌండ్ ది వరల్డ్' త్వరలోనే ఆంధ్రలో వెస్టిటీక్సర్స్ వారిద్వారా విడుదల కానుంది. ఈ చిత్రానికి జగదీష్ కణ్ణల్ మాటలు, స్వర్గీయ శైలేంద్ర హస్రత్ పాటలు వ్రాశారు. శంకర్, జైకిషన్‌లు సంగీత దర్శకులు.

లంబు ఇన్ హాంకాంగ్

ఎస్. బి. ఫిలింస్ వారు కుంకుం, షేక్ ముక్తార్, సుజిత్‌కుమార్, హెలెన్, మిస్రీ, జయంత్‌లతో "లంబు ఇన్ హాంకాంగ్" అనే చిత్రాన్ని హిందీలో హార్‌సుఖలాల్ దర్శకత్వంతో నిర్మిస్తున్నారు.

డాకూ మంగళ్‌సింగ్

దారాసింగ్ మంగళ్‌సింగ్‌గా, వృద్ధిరాజ్ కపూర్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ తాకూర్ సంగ్రామ్‌సింగ్‌గా, ముంతాజ్ రాజ్‌కుమారిగా నటించిన పింకా ఫిలింస్‌వారి తజుమన్ కలర్ హిందీచిత్రం 'డాకూ మంగళ్‌సింగ్' ఫిబ్రవరి మాసాంతంలోగాని మార్చి మొదటివారంలోగాని విడుదలకానుంది

ఆనంద్‌బక్షి పాటలు వ్రాయగా, లక్ష్మీకాంత్, ప్యారేలాల్ సంగీతం సమకూర్చారు. సర్వూ, నిరంజన్‌శర్మ సౌదాగర్‌సింగ్.

సన్నత

తండ్రి హత్యచేయబడ్డాడు. తల్లి ఎవరితోనో పెళిపోన్‌లో మాట్లాడటం విన్న కుమారుడు ఆ హత్య రహస్యం కొంత తల్లికి తెలుసనుకొని, తండ్రి దగ్గర కు పూనుకొంటాడు. దూరంగా ఎక్కడో వున్న ఇదే దురానికి వెళ్ళి అక్కడ నివసిస్తున్న వృద్ధురాలిని అమె కుమార్తెను చూస్తాడు. అనిల్ ఛటర్జీ తండ్రిగాను కుమారునిగాను ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రంలో తనూజ నాయక్, దేవిడ్, రాజ్‌మహార్ అనిల్‌సేన్, ప్రతిమాదేవి, జానకీదాస్, రవి కాంత్‌లు కూడా నటించిన ఈ చిత్రాన్ని నిర్మించినది జి. సి. ఫిలింస్, దర్శకుడు: మహేంద్ర సభారిలాల్, సంగీతం: హేమంత కుమార్, రచన: బ్రజ్‌నెత్యాల్. రామకృష్ణా ఫిలింస్‌ద్వారా త్వరలో విడుదలకానున్న.

స్పయ్ ఇన్ గోవా

బొంబాయిలో ఒక హోటల్‌లో సుకాం పెట్టి దొంగరవాణా వ్యాపారం సాగిస్తున్న ఒక దొంగల సిండికేట్ తమ సభ్యుడెవరైనా పోలీసులకు చిక్కితే వానిని చంపివేయ ఎద్వారా రక్షణ కలిగించుకొంటూ వుంటుంది. సుందర అనే గ్యాంగ్ సుబర్నే ఇన్ డైరెక్టర్ పిందో ఎట్టుకొంటారు. అతణ్ణి చంపడానికి జుమిని నియమించి ముతా గోవాకు హెడ్‌క్వార్టర్స్‌ను మారుస్తుంది. అక్కడ జరిగే సాహసిక చర్యలు ఇతివృత్తంగా సురేష్ నిక్సన్‌వారు షేక్‌ముక్తార్, రణధావా, మలిక్, అనర్‌నాథ్, షేరి అబుజ్ ఇరాసి, మీనాక్షి మొదలైన వారితో, ధర్మకుమార్ దర్శకత్వాన నిర్మించిన హిందీ చిత్రం 'స్పయ్ ఇన్ గోవా'

దస్ లాఖ్

ఢిల్లీ, కాన్పూర్, బొంబాయి, లక్నోలలో విడుదలై విజయంపొందిన దేవేంద్ర గోయెల్ ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం 'దస్‌లాఖ్'. జితేంద్ర, సంజయ్‌ఖాన్ ప్రధాన భూమికలు నిర్వహించినవి. అతిత్వరలో వెస్టిటీవారిద్వారా విడుదల కానుంది. రవి సంగీత దర్శకుడు,



"ఇద్దరు మొనగాళ్లు" లో కాంతారావు, కృష్ణ.

పీపుల్స్ డెమాక్రసీకి జవాబు

(4 వ పేజీ తరువాయి)

ఉందాల్సింది. ఐక్య ప్రజా పోరాటాన్ని, దూక నిలువ తగ్గింపు సంబంధంగా ఉదయించిన సమస్యలపై రాజకీయ తోడ్పాన్ని కోరి ఉండవలసింది. దానికి బదులుగా "బట్టబయలు చేసే" తన ఉద్యమం గురించే పట్టుబట్టారు.

ఎన్నికలలో కాంగ్రెసునూ, అలీ వృద్ధి నిరోధక పార్టీలను పార్లమెంటులోనూ, శాసన సభలలోనూ కూడా ఓడించేందుకు అవకాశ, ప్రజాతంత్ర ప్రతిపక్షాలతో ఐక్య న మటుకు ఏర్పరచేందుకు కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నించింది

దీనిలో ఎక్కడా కాంగ్రెస్‌అనుకూలోద్యమానికి సాక్ష్యం లభించదు కానిపీపుల్స్ డెమాక్రసీ, మార్క్సిస్టుపార్టీ నాయకులూ, తాము కమ్యూనిస్టు పార్టీనుండి వైదొలగి "మార్క్సిస్టు" పార్టీని ఏర్పరచిన తర్వాత ఈ కాలంలో ఇందుకు ఎలాంటి సాక్ష్యాన్ని చూపడానికి ప్రయత్నం చేయలేదు.

చైనా భారత దేశంపై దాడిచేసిన సమయంలో 1962 అక్టోబర్ నవంబరులో పార్టీ ఐక్యంగా ఉన్న కాలంలోని రాజకీయాలను గురించి వారు ప్రస్తావించుకొన్నారు. నక్సలైటు దక్షిణంగా చైనా సాయుధ దళాలు నుండుకు చొచ్చుకొని వచ్చిన సందర్భంలో దేశరక్షణను బలపరచుకూ ఐక్యపార్టీ తీసుకొన్న వర్గాను గురించి కాంగ్రెసు అనుకూలురనే ఈ ఆరోపణను కమ్యూనిస్టుపార్టీపైన వేస్తున్నారు.

భూపేష్ గుప్తాకు జరాలు ఇస్తూ, పీపుల్స్ డెమాక్రసీలో ఇటీవల ఒక వ్యాసం వ్రాశారు. తిరిగి అదే సమస్యను ఇందులో ప్రస్తావించారు దేశ రక్షణ ప్రయత్నాలను కమ్యూనిస్టుపార్టీ బలపరచడం కాంగ్రెస్‌తో భాగస్వామ్యంగా చిత్రించుకున్నారు. ప్రభుత్వ రక్షణ ప్రయత్నాలను బలపరచుకూ పార్లమెంటులో కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదనలు ఉపన్యాసాలనుండి భాగాలను దీనినిబట్టు చేయడానికి ఉటంకించు తున్నారు.

న్యూఏజ్‌లో శ్రీ భూపేష్ గుప్తా తన వ్యాసంలో సుబాస్ పరచినట్లుగా ప్రస్తుత మార్క్సిస్టుపార్టీ నాయకులు పార్లమెంటులోను, శాసన సభలలోను యుద్ధ ప్రయత్నాలను బలపరచుకూ మాట్లాడారు. బహిరంగంగా ప్రకటనలు చేశారు.

1962 సంక్షోభంపై జాతీయ సమితికి వారు బయాయచేసిన ముసాయిదాలో కూడా దేశరక్షణను బలపరచే వైఖరినే వారు తీసుకొన్నారు. అందుచే ఈ ఉపన్యాసాల ఆధారంగా కాంగ్రెస్‌తో భాగస్వామ్యం అనే ఆరోపణవల్ల మార్క్సిస్టులకూ, వారి పక్షిక పీపుల్స్ డెమాక్రసీకి జరిగే లాభం ఏమీలేదు.

ఆ అత్యంత కిష్ట కరసమయంలో కమ్యూనిస్టుపార్టి చేసిన ప్రతి నిర్ణయమూ ప్రకటన, ఎత్తుగడ, అన్ని సరియైనవనే వాదనకు మేం పోవడంలేదు.

తీవ్రమైన లొసుగు

కమ్యూనిస్టు పార్టీ విధానంగురించి, విధాన నిర్ణయాలగురించి పీపుల్స్ డెమాక్రసీ మార్క్సిస్టుపార్టీ నాయకుల విమర్శ తీవ్రమైన లొసుగుతో కూడి ఉంది

ఆయుధాలను వర్తక ప్రాతిపదికపై కొనుగోలు విషయమై భారత కమ్యూనిస్టుపార్టీ వైఖరిని గురించి, ఇంకా ఈ సంక్షోభానికి సంబంధించిన అనేక సమస్యల గురించి వారు పదేపదే విమర్శించినప్పటికీఅనాటిపరిస్థితిగురించి నిర్దిష్టంగానుగ్రంగా నేటివరకు వారు వివరించలేదు. ఆ పరిస్థితులలో ఏవిధ సంభవలంబించి యుండవలసిందో తెలియచేయలేదు.

అనాటి సంక్షోభంలో పాత్ర వహించిన అమెరికా తదితర సామ్రాజ్యవాదాలున్నాయి. భారత ప్రభుత్వం ఉన్నది. భారతదేశ మితవాద అభివృద్ధినిరోధకశక్తు లున్నాయి. ఇంకా అనేక చిన్న చిన్న శక్తులున్నాయి.

ఈ కాలం గురించిన మార్క్సిస్టుపార్టీ పరిశీలనలో ఈ శక్తులు కన్పించలేదు. బతే అవిమాత్రమే కాదు శక్తులు. చైనా తీవ్రమైన పాత్ర వహించింది. ఏమిటా పాత్ర? భారత చైనా సంక్షోభంలో చైనా యొక్క, చైనా కమ్యూనిస్టు పార్టీ యొక్క పాత్రను వారుచి తక్షిత్తో నిర్మోహమాటంగా పరిశీలించితే తప్ప, ఈ పరిశీలన పాక్షికమై ఆ విధంగా తప్పు పరిశీలన అవుతుంది.

పరిస్థితిని తప్పుగా పరిశీలించి దాని ఆధారంగా కమ్యూనిస్టుపార్టీపై ఆరోపణలను ఆపాదించడం సమస్యలను స్పష్టం చేయడానికి, సత్యాన్ని తెల్సుకోవానికి ఉద్దేశించి చేయడంకాదు. దీనిని నిందారోపణ చేయడం అని అనడంకన్నా మరో రకంగా అనలేం. ఉదాహరణకు ఎంతో చర్చింబడిన ఈ సమస్యను "అమెరికా సైనికసహాయాన్ని తీసుకొందాం. 1962 నవంబరులో చైనా సైన్యం సరిహద్దుకు దక్షిణంగా భారత భూభాగంలో ఉంది. అది ఇంకా పురోగమించుతోనేవుంది. రక్షణ సమస్య నిజమైన సమస్య. కాంగ్రెసుపార్టీ, ఇతర మితవాదపార్టీలు, భారత ప్రభుత్వమూ ఆయుధాలు పొందడానికి తీవ్రంగా ప్రయత్నించుతున్నాయి కొందరు సామ్రాజ్యవాదుల సైన్యాలు కావాలన్నారు, సామ్రాజ్యవాదులను సైనిక సహాయం అందచేయవలసిందిగా ప్రభుత్వం విజ్ఞప్తిచేసింది.

ఆనందర్భంలో కమ్యూనిస్టుపార్టీ సామ్రాజ్యవాదేతర సైన్యాలను ఆహ్వానించడాన్ని వ్యతిరేకించింది. భారతదేశం, వర్తక ప్రాతిపదికపైన మాత్రమే ఆయుధాలనుకొనాలని కమ్యూనిస్టు పార్టీ చెప్పింది. ఈ సందర్భంలో ఒక విషయం గమనించాలి. వాస్తవాలరహితంగా చైనా సైనికంగా దుస్సాహసానికి ఒడిగట్టిన సందర్భంలోనే అసలు ఆయుధాల సహాయమూ లేక ఆయుధాలు కొనుగోలూ అనే సమస్య ఉత్పన్నమైంది. ఈ విషయాన్ని విస్మరించడం. సామ్రాజ్యవాద సేరలను ఆహ్వానించాలని భారతదేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు చేసే గగ్గోలు సురచి పోవడం ఆయుధాల కొనుటపైకమ్యూనిస్టుపార్టీ వైఖరినిఅమెరికాకు భారతదేశాన్ని అమ్మనేయడంగా చిత్రించడం, తీవ్ర రాజకీయ విమర్శకాకూడదు.

పీపుల్స్‌డెమాక్రసీ తిరిగి ఇలా వల్లించుతోంది:

"...వారి సహకారంతోనే కాంగ్రెస్ నాయకులు దేశ సార్వభౌమాధికారాన్ని అమ్మివేసే పంథాలో అడుగుపెట్టారని భూపేష్‌గుప్తా, అతని పార్టీ నాయకత్వమూ గర్వపడవచ్చు..."

వాస్తవ విషయం ఇదికాదు

దీనికి ఆధారంగా వాస్తవ విషయాలేవీ లేవు. చైనా దేశంలోకి చొచ్చుకొని రావడం మూలంగా కమ్యూనిస్టు, ప్రజాతంత్ర శక్తులకు తీవ్రమైనపరిస్థితి ఏర్పడినప్పటికీ, 1963 ప్రారంభంలోనే అమెరికా ఒత్తిడికి వ్యతిరేకంగా దేశంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను సమీకరించడానికి కమ్యూనిస్టు పార్టీ పోరాటాన్ని ప్రారంభించింది. 1963 ఫిబ్రవరిలో కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఆయుధాల సహాయానికి బ్రిటన్ అమెరికాలు ఎత్తిన షరతులపట్ల తీవ్రమైన ఆంక్షలను వెలిబుచ్చింది.

ఆత్యాత అమెరికా సామ్రాజ్యవాదులు తెచ్చే ప్రతి నిర్దిష్ట ఒత్తిడి పర్యవసాన వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదన చూసి అనేక ప్రజాపోరాటాలను నడిపింది. వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందానికి వ్యతిరేకంగా ప్రజాతంత్ర శక్తులను సమీకరించి అది అసమ్మతిని తెలియచేసింది. ప్రజా ఒత్తిడికిలొంగి ప్రభుత్వం ఈ ఒడంబడికను రద్దుచేసుకోవలసి వచ్చింది. అమెరికా విమాన ఘాతం అంటూ వచ్చిన నూతన విషయంలోకూడా భారత ప్రభుత్వం తన వైఖరిని సవరించుకోవలసివచ్చింది, విమాన విన్యాసాలవరకే దానిని పరిమితంచేసింది ప్రభుత్వం. భారత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళం ఉండటానికి వ్యతిరేకంగాకూడా కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా అసమ్మతి తెలియచేసింది. ప్రజా ఒత్తిడికిలొంగి ప్రభుత్వం ఈ ఒడంబడికను రద్దుచేసుకోవలసి వచ్చింది. అమెరికా విమాన ఘాతం అంటూ వచ్చిన నూతన విషయంలోకూడా భారత ప్రభుత్వం తన వైఖరిని సవరించుకోవలసివచ్చింది, విమాన విన్యాసాలవరకే దానిని పరిమితంచేసింది ప్రభుత్వం. భారత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళం ఉండటానికి వ్యతిరేకంగాకూడా కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా అసమ్మతి తెలియచేసింది.

కాంగ్రెసు ప్రభుత్వంతో కమ్యూనిస్టుపార్టీ భాగస్వామ్యం వహించిందని పీపుల్స్ డెమాక్రసీ చెప్పిన ఉదాహరణ ఏమంటే 1963 - 64 బడ్జెట్‌లో విధించిన భారీ పన్నులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ ప్రజా ఉద్యమాన్ని నడపడానికిపరస్కరించిందని. ఈవిషయంలో కూడా వాస్తవాలు. పీపుల్స్ డెమాక్రసీ ఆరోపణలకు పూర్తిగా విరుద్ధంగాఉన్నాయి.

కొత్త పన్నులకు వ్యతిరేకంగా పార్లమెంటులోని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ఉభయసభల్లోను ఎంత పటుతరంగా పోరాడారో ఆ సంవత్సరపు బడ్జెట్ సమావేశ ప్రసంగాలను పరిశీలించితే సరిపోతుంది. అధిక పన్నులకు వ్యతిరేకంగా. నిర్బంధ పొదుపు పథకానికి వ్యతిరేకంగా బంగారు తంబోలు పటానికి వ్యతిరేకంగా ఇంకా తదితర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ 1963లో పెద్ద ఉద్యమం నడిపింది. ఈ సంచర్యంలోనే ప్రజల కోర్కెల గురించి కోటినంతకాలు చేయించింది. 1963 సెప్టెంబర్ 18వ తేదీన రాజధాని ఢిల్లీలో మహా విజ్ఞాపన యాత్ర సాగించింది.

1963-64 సంవత్సరాలలో అనేక సమ్మె పోరాటాలు జరిగాయి. బోనస్, జీవన వ్యయానికి కడుపుతర్పం కల్పడం మొదలైన సమస్యలపై నెల్లూరు దగ్గరలో అఖిల భారత స్థాయిలో పోరాటం జరిగింది. ఈ విషయంలో పోరాట విధానాలను రూపొందించినదీ నాటిని నడిపినదీ ఎ.ఐ.టి.యు.సి. లోని కమ్యూనిస్టు నాయకులే. అందుచే కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌తో భాగస్వామ్యం వహించుతున్నదనే మార్క్సిస్టుల ఆరోపణ, నిష్పాక్షికులైన పరిశీలకు లెవరికైనా, వాస్తవ విషయాలతో కూడినదికానది స్పష్టమౌతుంది.

"భారత కార్మిక వర్గ ఉద్యమాన్ని ప్రభుత్వ బడాపెట్టుబడిదారీ నాయకత్వానికి అనుబంధంగా వారు (కమ్యూనిస్టులు) తయారు చేస్తున్నదని" పీపుల్సుడెమాక్రసీ చేసే ఆరోపణ పూర్తిగా అబద్ధం అని స్పష్టమౌతూనేవుంది.

భారత కమ్యూనిస్టుపార్టీ రివిజనిస్టుపార్టీ అని మార్క్సిస్టుపార్టీ నిర్వచించడం ఎంత నిరంకుశం! ఎంత అసంబద్ధం! "రివిజనిస్టులే" లనీ, "డాంగేమూలా" అనీ పిలిచే ఈ వరస క్రమం అంతా మొదట చైనా కమ్యూనిస్టుపార్టీ ఉపయోగించినదే. పీపుల్స్ డెమాక్రసీ ఎంత కాదన్నప్పటికీ మార్క్సిస్టుపార్టీ ఈ పదజాలాన్నంతటినీ చైనా కమ్యూనిస్టుపార్టీ నుండియే అరువుతెచ్చుకొంది.

వెర్రి ఆశ

భారత కమ్యూనిస్టుపార్టీపైన నిందారోపణమైన ఈ ప్రచారాన్ని "మార్క్సిస్టు"లు ఆదేవిగా ఎందుకు కొనసాగిస్తున్నారు? కాంగ్రెస్ అనుకూలమైనదీ కమ్యూనిస్టుపార్టీ అని ప్రచారం కొనసాగించినట్లయితే, అధికార ప్రజాతంత్ర ప్రజలు కమ్యూనిస్టు జనసామాన్యం ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను గెల్పించబోరని వారి ఆశోధన. 1965 లో కేరళ ఎన్నికలు. అలాంటి సాధ్యమునిభావించేటట్లు నిరూపించారని వారి భావన. ఎన్నికల సంప్రతింపుల సమయంలో మార్క్సిస్టుపార్టీ నాయకుల అహంభావ వైఖరికికూడా ఇదే కారణం గావచ్చు. ఎన్నికల ప్రచారంలో కమ్యూనిస్టుపార్టీపై వారు చేసే ప్రసంగాలు ఇదే అహంభావ ధోరణిని తెలియచేస్తున్నాయి.

"మీదుగానుక మా షరతులకు ఒప్పుకొనక పోయేటట్లయితే కేరళలో జరిగిందే తిరిగి జరుగుతుంది" అనివారి బెదరింపు.

ఈ అంచనా తప్పని రుజువవుతుందనడంలో సందేహంలేదు. 1967 నాటి కేరళ, భారత దేశమూ 1965 నాటి కేరళలాగా లేవు 1965 తర్వాత చాలా విషయాలు జరిగాయి. అందుచే ఇలాంటి నిందారోపణలవల్ల ప్రజలు మోసపోరు. దేశంలో అతివాద ప్రజాతంత్ర ప్రతిపక్ష శక్తులన్నింటికీ, తనపుతగిన నష్టం జరిగిన తర్వాతనాని దురదృష్టవశాత్తు మార్క్సిస్టుపార్టీ నాయకత్వం ఈ విషయం గ్రహించడంలేదు.

గుమాస్తా

(5 వ పేజీ తరువాయి)

తమతోపాటు కుర్చీమీద కూచోమన్నా "వద్దవాలేదు సార్," మీరు కూచోండి నేనిక్కడ కూచుంటాను అంటూ, క

విశాలాంధ్ర
చదవండి
చదివించండి
చందాదారులుగా చేరండి
చందాదారులుగాచేర్పించండి



RUBBER & PVC INSULATED CABLES & FLEXIBLES.



RUBBER & PVC INSULATED CABLES AND FLEXIBLES AND I.I.K.V PVC POWER & CONTROL CABLES.



GROOVED CONTACT WIRE AND STRANDED AND SOLID COPPER WIRE & CADMIUM COPPER CATENARY.



AAC AND ACSR AND SOLID ALUMINIUM WIRES.



ENAMELLED WIRES AND PAPER/COTTON COVERED WIRES AND STRIPS.

for all purposes

NICCO
WIRES & CABLES
TO RELEVANT ISS & BSS
for Dependability & Durability

WIRES NICCO CABLES

THE NATIONAL INSULATED CABLE CO., OF INDIA LTD.
NICCO HOUSE, 2 HARE STREET, CALCUTTA-1
BRANCH : KASHMERE GATE, POST BOX NO. 1644, DELHI

ఏజెంట్లు వున్న ప్రదేశాలు:
బొంబాయి * మద్రాసు * గౌహతి * పాట్నా * లక్నో
కాన్పూర్ * కటక్ * రూర్‌కెలా * జబల్‌పూర్ * నాగపూర్
సికింద్రాబాద్ * బెంగుళూరు * కోజికోడ్ * ఎర్నాకులం
కొట్టాయం * త్రివేంద్రం

ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి:
M/s. విష్ణు ట్రేడింగ్ కార్పొరేషన్, (ప్రై) లిమిటెడ్
విశాఖపట్నం, విజయవాడ
ఫోను: 72827 గ్రామ్స్: VISHNUTRAD

గుమాస్తా

శ్రీమతి అడవికొలను పార్వతి

(గత సంచిక తరువాయి)

నేనే ఉంగజట్టులేక తొమ్మిది గంటల ప్రాంతంలో డాక్టరుగారు ఇంటికి వచ్చేసేసరికే వెళ్ళాను. ఆ ప్రక్కనే ఉన్న స్పెషల్ వార్డులోని కేసును అత్యంత ఆసక్తితో చూస్తున్నారువారు. లోపలికి వెళ్ళి ఆయన్ని పిలుద్దామనుకొనేసరికి అక్కడ వున్న నర్సు వెళ్ళిపోవాడని నన్నుఅడిగింది. ఆ మాట అరగంట క్రితమైతే అయ్యేక డాక్టరుగారు బయలుదేరబోతున్నారు. "బ్రదరూ! పరిస్థితి ఏమీ బాగా లేదు. తమరు ఒక్కసారి వచ్చి ఏదైనా మందు ఇవ్వవలసినదిగా" కన్నీటితో ప్రార్థించాను. కాని ఆయన నిర్దాక్షిణ్యంగా కారులో వెళ్ళిపోయారు ఇంకా ఆశ చావక కారుదాకా వెళ్ళబోతున్న నన్ను నన్ను చెయ్యిపట్టుకొని ఆపింది. "పొద్దున్న వచ్చి చూస్తారులే పెద్ద పెద్ద డాక్టరుగారి దారికి అడ్డం తగులుతావేమిటి" అని నన్ను కసిరింది. చేసేదేమిలేక దుఃఖంతో అవమానంతో, నిస్సహాయంగా పిల్లవాని వార్డుకు చేరుకొన్నాను. ఆ రాత్రి ఏన్నెండుగంటల వేళ నిస్సహాయంగా కుర్రవాడు నా చేతిలో అశరీరుడై పోయాడు. అప్పటిదాక మనుకు మనుకు పంటున్న నా ఆశాజ్యోతి ఆరిపోయింది. ప్రపంచమంతా అంధకార బంధురంగాతోచింది. గుండె రాయిచేసుకొని, చనిపోయిన ఆ నిలువానిని దుప్పటిలో చేసుకొని ఇంటికి చేరుకొన్నాను. ఆ తెల్ల వారి మావారు వచ్చారు, ఉసుసుంది. జరిగిన దానికి ఇద్దరం కుమిలిపోతూన్న ఇంకేమి చేయుతోచేయాం. మావారి "అస్తి దర్శం" ఆఫీసు పనికోసమే ధారపోశారు. పెళ్ళాం బిడ్డల కష్టసుఖాలు కూడ లెక్కచేయలేదు. ఆఫీసు పనిలో కాని ఆయన ఎంత కష్టపడి పనిచేసినా గుమాస్తా ఎనే మిగిలింది. ప్రమోషన్ అవేదేకాదు. మాతరం ఇలా గడిచింది. కష్టాలలో. మా పిల్లలైనా పెద్ద ఉద్యోగాలు చేస్తారు అన్న మాశలు పలించలేదు. మా ఆర్థిక ఇబ్బందులవల్ల మా పెద్దమ్మాయిని ఇంటర్మీడియట్‌తో ఆపివేసి తన ఆఫీసులోనే ఒక గుమాస్తాగా చేయించారు. ఇంక మా పెద్దమ్మాయి సుగుణ అందదంచాలు చూచి మా స్నేహితురాలు కట్నం అక్కరలేకుండా తను కొడుక్కు చేసుకుంటానని ముందుట పడింది. కాని పెద్ద ఉద్యోగస్తుడైన ఆమె భర్త అందుకు ఒప్పుకోలేదు. దానికి మా స్నేహితురాలు భర్త చెప్పిన కారణం ఇదట. నాకు కట్నం కానుకలమీద ఆశలేదు. పిల్ల నచ్చింది. అయినా బొత్తిగా గుమాస్తా కూతురును చేసుకొంటే నా స్టేటసుకి నామోషికాదా అన్నాడుట. సరే దానికి మా కందుబాటులో ఉన్న ఏదోసంబంధం చేశామనుకో అంటూ శారదమ్మగారు దుఃఖిస్తూ ఈసారి పిల్ల కొన్నారు. ఇంతలో విమల భర్త శ్రీధరరావు రావడంచూసి "నేను వెళ్ళాస్తాను అమ్మాయి" అంటూ, శారదమ్మగారు వెళ్ళిపోయారు.

క్రమంగా కాలగర్భంలో అయిదు సంవత్సరాలు గిట్టుచు తిరిగి పోయాయి. విమల భర్త ఆఫీసు పని అవడం అపూరు మళ్ళీ రావడం జరిగాయి. ఇప్పుడు శారదమ్మగారి భర్త రిటైర్డు అయ్యాడు. శారదమ్మగారు ఈ మధ్య సుస్త్రీతో మంచం పట్టేసు, అరోజు విమల ఒకే ఒక్క కూతురు వనజాణి పుట్టినరోజు. ఆసలే అందంగా తీగా వుండే విమల అధికార దర్పం తోడుగాగ మరింత తీగా వుంది. కూతురు పుట్టిన రోజు పేరంటం శారదమ్మగారి ఇంట్లో కూడా పిల్చింది. అయితే ఆ పిలుపులో వెనుకటి హార్దవం లేదు. శారదమ్మగారు తన కోడలు శ్యామలను పంపేసు పేరంటానికి. ఆఫీసరుగారి ఇంటిముందు అనేకకార్లు ఆగిఉన్నాయి. రవ్వల దుద్దులవారు, టిష్యూ, కంచి పట్టు చీరలవారు ఒక్కొక్కరే ఆకాల్లోంచి దిగుతున్నారు వయ్యారంగా. వాళ్ళందరితో కలసి. పసుపుకాడు నేత చీరతోవున్న శ్యామల లోపలకు వెళ్ళడానికి కాస్త బిడియపడింది. అందంగా అలంకరించిన పెద్ద హాలులో అరేబియన్ తివాసీలమీద ముత్తయిదువులు అందరూ ఆశీనులయ్యారు. ఆఫీసరుగారితో పనులున్నవాళ్లు చాల విలువైన బహుమతులు ఇచ్చేరు పాపకు. ఏ మల గొప్పింటి స్త్రీ లందర్ని పేరుపేరున పలకరించి. వాళ్ళకు అమిత మర్యాద చేసింది. శ్యామలకేసిమాసి చూడనట్లుగా ప్రవర్తించింది. శ్యామల తాను తెచ్చిన చాకెలెట్లు దబ్బా పాప చేతిలో పెట్టింది. విమల గొప్పింటి ఆడవాళ్ల అందరికి వెండి కుంకుమ భరణెలు, మిఠాయిలు పళ్లు మనంగా ఇచ్చి గొప్పగా సత్కరించింది. ఆ సందడిలో ఓవారగా కూర్చున్న శ్యామలకి సందూ తాంబూలం యివ్వాలన్న మాటే మర్చిపోయింది. చాలాసేపు చూచిన ఇంటికి వెళ్ళనా మానన అని సందేహిస్తోంది. ఇందాకట్నుంచి శ్యామల అవస్థ గమనిస్తున్న వాళ్ళ ఆఫీసుప్యూను విమలతో "అమ్మగారూ మన గుమాస్తాగారి భార్యకు పండుతాంబూలం ఇవ్వలేదంది" అన్నాడు. "ఓహో అలాగ, అంటూ విమల వాళ్ళ వంటమనిషి సుబ్బమ్మగారితో "గుమాస్తాగారి భార్యకు పండు, తాంబూలం ఇవ్వండి" అనేసి వెళ్ళిపోయింది. సుబ్బమ్మగారు రెండు అరటిపండ్లు తాంబూల యిచ్చేరు శ్యామలకి. విమల అందర్లోకి తన్ను చూసిన చిన్న చూపుకి శ్యామల మనస్సు చిప్పుక్కుపంది. నెలాఖరురోజులు. చేతిలో డబ్బులేకపోయినా ఆ అమ్మని, ఈ అమ్మని బదులడిగి నాలుగు స్నరపెట్టి అమె చాకెలెట్లు దబ్బా కొంది. దానిమీద అందంగా ఉన్న పిల్ల బొమ్మను చూసి, ఆ డబ్బాను తనకు ఇమ్మని శ్యామల పంటి బాబు యింతో పేచీ పెట్టాడు. శ్యామల చేతిలోంచి ఆ డబ్బా బలవంతాన లాక్కొని వాడు గదిలోకి వెళ్ళి మూలదాక్కొన్నాడు. వాడు ఆ డబ్బా ఎంతకు ఇవ్వనని పేచీ పెడితే శ్యామల వాడ్నిచాలుగు కొట్టి బలవంతాన ఆ డబ్బా వాడి చేతిలోంచి తీసుకొంది. ఆ దృశ్యం శ్యామల మనస్సును మాటి మాటికి బాధిస్తూనేవుంది. ఆ పనివాడికి ఎప్పుడు. ఎవరూ ఇలాంటి చాకెలెట్లు దబ్బా బహుమతిగా ఇవ్వలేదు. తల్లితో రెండు ప్రయాణం చేస్తున్నప్పుడు. స్టేషనులో తోపుడు బండిలోవున్న, చాకెలెట్లు దబ్బాలు చూచి వాడు కొనమని పేచీ పెట్టేడు. నాలుగు రూపాయలు పెట్టి ఆ దబ్బాలు కొనడం ఇష్టంలేక, శ్యామల వాడికి ఎప్పుడు కొనలేదు. దుఃఖంతో, అవమాన భారంతో శ్యామల ఇంటికి చేరుకొంది. ఆమె ఇంటికి వచ్చే సరికి ఆ ఇల్లంతా ఆనంద కోలాహలంతో మునిగివుంది. అందుకు కారణం శ్యామల కొడుకు సూర్యారావు పి. యు సి పట్టు క్లాసులో వ్యాసవచనం. శ్యామల మామగారు. ఆమె భర్తతో ఇలా అంటున్నారు. ఒరేయ్ నేనా రిటైరై ఆయ్యాను. ఈ గంపెడు సంసారం నీవు ఒక్కడవు ఈదలేక పోతున్నావు. నీకికి ఏ ఇంజనీరింగో, డాక్టరో వంటి చదువుకు ఏలాగు చెప్పించలేము. కనక మన ఆఫీసులోనే గుమాస్తాగానే చేర్పిస్తివా, ఏదో తన్నీళ్ళకు పేన్నీళ్ళు. నీకు ఏదో సాయంగా వుంటాడు. కుర్రవాడు తెలివైనవాడు గనుక బి. ఏ. ప్యాసై అ పై ఆఫీసు పెన్షనులు అన్ని త్వరలో వ్యాసైతే వాడు ఆఫీసరు అవకూడదా ఏమిటి" అన్నాడు. శ్యామల భర్త తండ్రి మాటలకి ఏమి సమాధానం చెప్పనా అని ఆలోచిస్తున్నాడు, భర్త సందిగ్ధావస్థనూచి శ్యామల తీవంగా ఇలా అంది. "నా కొడుకు గుమాస్తా ఉద్యోగం చేయడం ఎంతమాత్రం నాకు యిష్టంలేదు. మూడవతరంలో అయినా మన దారిద్ర్యం వదలాలి. వాడిచదువుకోసం మన రెండు ఎకరాల పొలం అమ్మేద్దాం. దాబు ఇ జనీరింగుఅంటే మనసుపడుతున్నాడు. వాడి చదువు కోసం మా పుట్టింటివారు ఇచ్చిన నాఎకరం పొలంకూడ అమ్మేస్తాను" అంది. "కోడలు చెప్పినట్లే చేయి నాయనా. చదువుకొని వ్యక్తిలోకి రావలసిన పిల్లవాడు. వాడ్ని ఇప్పటినుండి గుమాస్తా ఉద్యోగంలో పెడితే ఆ గుమాస్తా ఉద్యోగమే వాడి కాలన్నంతా తినేస్తుంది. ఇంక వాడు ఆపైన బి.యేలు వదవాలేదు. ఆఫీసరు అవడం అంతంతమాత్రమే. ఎలాగో సాహసించి వాడ్ని ఇంజనీరింగులో ప్రవేశపెట్టు నాయనా" అన్నారు. శారదమ్మగారు. "ఆలాగేచేద్దాం, అన్నాడు శ్యామలభర్త. ఆ వార్త విన్న సూర్యరావు ముఖం ఆనందంతో వికసించింది. మనమట్టిన దగ్గిరగా తీసుకొన్నాడు ప్రేమతో శారదమ్మగారు. శ్యామల కళ్ళలో ఆనందభాష్పాలు నిలేయి. పెద్ద బంగాళా, దానిముందు అందమైన చిన్నకారు, ఆ ప్రక్కనే తీగిగా నుంచున్న ఇంజనీరు సూర్యారావు. ఆమె మనోనేత్రంలో గోచరించాయి. ఆమె మనుసులో ఇంకాఎన్నో అందమైన బొమ్మలు కదిలిపోతున్నాయి. "అన్నట్టు ఏమే శ్యామలా! పేరంటం విశేషాలు చెప్పలేదు" అన్నారు శారదమ్మగారు. ఏముంది అత్తమ్మీ వెళ్ళమన్నారుఅని వెళ్ళాను చీ!!! ఆ విమలకి భూమి ఆకాశం కన్పిస్తోందా" అంది శ్యామల. ఆమె కంఠంలో కర్కశత్వం ప్రవేశించింది. "అసలు ఏమి జరిగిందమ్మా! అన్నారు" శారదమ్మగారు. అయినకాడికి అప్పుచేసి, నాలుగున్నర పెట్టి చాకెలెట దబ్బాకొంటేగానీ మీరు ఊరుకోన్నారు కాదు, కాని మన బహుమానం అవిడకేం లెక్కా? జూ? అదేం అతిశయ మమ్మా, కూర్చోపనేనా అనలేదు. అందరికి వెండి కుంకుమ భరిణెలు, మిఠాయిలు ఇచ్చి, నాకు వట్టి పళ్ళు తాంబూలం వంటామేచేత ఇప్పించింది. అంది" శ్యామల కోపంగా. "హూ!" ఎంతట్లో మర్చిపోయింది వెనకటి స్థితి. మొగుడు ఆఫీసరు అవడంతోనే అంత కళ్ళు మూసుకుపోవాలా మాయమ్మా! అంది" కసిగా శారదమ్మగారు.

సమాంతరైలు ప్రయాణంవంటిది. ఎక్కడోయేవాళ్ళు స్థలం సంపాదించుకుంటారు. మనుషులంలో తమ వెనకాలె ఎక్కడోతున్న వారిని అటకాయిస్తారు. వాళ్ళని చూసి అసహ్యించుకుంటారు. గేలిచేస్తారు. అవమానిస్తారు. ఈ రైలు ఇలా సాగుతూనేవుంటుంది.

(సమాప్తం.)

గారడి పాము

—వరవరరావు

చేవగల తాచుపామయితే
కోక తొక్కినా బుస్సుమని లేస్తుంది
పరవశించేట్లు పాడితే తప్ప
నాగస్వరాని కయినా లొంగదు
కోరలుతీసిన పాముకు
తలా, తోకాతేడా ఏముంది?
అందుకే నెత్తిమీద చెయ్యిపెట్టినా
మెత్తగా లొంగుతుంది.
ఆ రహస్యం తెలియకకాదు
పాములవాడు నాగస్వరం ఊదేది;
ఆ గారడీ అంతా
తన పామును కాదు
మనలను బుట్టలో వేసుకోడానికి,
ఆ పాముకూ తెలుసు తన నిర్వీర్యత
అయినా తనగుట్టు, యజమానిగుట్టూ
మనకెక్కడ బట్టబయలవుతుందోనని
బుసలు కొట్టినట్లూ
పడగ ఆడించినట్లూ
పరవశించినట్లు నటిస్తుంది.
అందులోనే అతనికి
ఆశక్తమయి పోయిన తనకూ
ఆదరువు ఉన్నది కనుక

మమత

—బ్రహ్మమూర్తిదుబే.

హృదయాలు రెండు

[5 వ పేజీ తరువాయి]

దగ్గర వున్నారు. నేను వెంటనే బయలు దేరాలి." అంది ఇందిర.

"పెద్దవుపులే! పిల్లలు కూడా యింటికి తిరిగి వచ్చే వేళ అయింది. వారు వచ్చిన తరువాత వెళదువు." అంది ఆ తల్లి.

ఆమె బలవంతం పైన ఇందిర లేవక తప్పు లేదు. వారిద్దరు వంట యింట్లోకి వెళ్ళారు. ఆ నడి వయస్సు స్త్రీ ఇందిరకు వలహారం, కాఫీ యిచ్చింది. తరువాత వారు గదిలోకి వచ్చి కూర్చున్నారు, ఆ యింటి యిల్లాలు ఇందిరను అడిగింది. "ఆ ఎండలో ఎందుకు బయలుదేరావమా, ?"

"నాన్నగారు పేరు ప్రతిష్టలను మినహా మరేదీ మిగల్చలేదని మీకు యింతకు పూర్వమే చెప్పానుగదా! ఇక పిల్లలను పోషించే భారం నామీదపడింది. ఏదైనా ఉద్యోగం చూద్దామని బయలుదేరాను. అన్నిచోట్లా వాకబ్ చేశాను. నా ప్రయత్నంవృధా అయింది. మా నాన్నగారికి బాగా పరిచయస్తులైన ఒకాయన వున్నారు. వారి ద్వారా ప్రయత్నం చేద్దామనుకొన్నాను. వారు గ్రామంలో లేరు. తిరిగి తిరిగి నిరాశతో ఇంటి ముఖం పడుతూండగా ఈ ప్రమాదం జరిగింది."

"ఉద్యోగం విషయం నేను చూస్తాను, నాకు కావలసినంత ఆస్తి వుంది. మేము బర్మాలో వుండేవారం. మావారు అక్కడ పెద్ద వ్యాపారం చేసేవారు. ఎంతో సంపాదించారు. కాని, వారు పోవటంచేత యిక పై దేశాలలో వుండటం యిష్టంలేక ఇక్కడికే - అసలు-మా స్వంత వూరుకూడ ఇదే. వచ్చేసాం. పిల్లలు చదువుకొంటున్నారు" అంది ఆ యిల్లాలు. ఆమెపేరు శ్యామలాంబగారు.

"పిల్లలు యేమి చదువుతున్నారమ్మా!" అంటూ ఇందిర అడిగింది.

"పెద్దపిల్ల కాలేజీలో చదువుకూవుంది. ఆడపిల్లలకు ప్రత్యేకంగా కాలేజీ లేకపోవటం చేతను, స్త్రీకి స్వాతంత్ర్యం కావాలనే అదర్శం కలదాన్ని కావటంచేతను ఆ మగపిల్లలను కాలేజీలోచదివిస్తున్నారు. చిన్నపిల్లహైస్కూల్లో చదువుకూ వుంది. పెద్దమ్మాయి కొంచెం అడంబరం కలది, చిన్నమ్మాయికి ఆవేమీ లేవు, వారు రావటంతోనే చూస్తావుగా" అన్నారు శ్యామలాంబగారు.

"స్త్రీలకు పురుషులతో సమానంగా విద్య అవసరమని, అలానే స్వతంత్రం వుండాలని నాన్నగారు చెప్పుకూవుండేవారు. ఆ స్త్రీ మన భారతీయ సంప్రదాయాలకు, ఆదర్శాలకు తిలకంగా వుండాలని వారి ఉద్దేశం. అందుచేతనే వారు నాకు విద్యను చెప్పించటంతో బాటు, అనేక ఆదర్శగ్రంథాలను, భారత తత్వశాస్త్ర గ్రంథాలను నాచేత చదివించారు. అంతేగాదు, స్త్రీకి స్వాతంత్ర్యం ఎంత అవసరమో వ్యక్తి స్వాన్ని కాపాడుకోవటంకూడ అంతఅవసరమని వారు ప్రబోధించేవారు."

"అమ్మా! నీవు వయస్సుకు చిన్నదానివైనవటికి భావాలుమాత్రం చాలా పెద్దవి. నాకు ఆచారాలు తప్పకపోయినా ఆదర్శాలు, భావాలు మీ కాలంవారికంటే యేమీ తీసిపోవు. అందుచేతనే-పిల్లల అభిరుచిని బట్టి నడుచుకొంటున్నారు."

"అంతటితో సరిపోదమ్మా! పిల్లలు తప్పు దారిని పడకుండా సరిదిద్దవలసిన కర్తవ్యం కూడ వుంది. అందుకు పెద్దల హెచ్చరికలు యెంతో అవసరం."

"నీవుచెప్పిందినిజమే, తల్లీ! పెద్దమ్మాయి వుంటే, దాని పట్టుదల వల్లనే ఈ యింటిని యిలా అలంకరించాను. ఏదో పూర్వం వారు సంపాదించిన కారువుంది. అదివద్దు, నాకు చిన్నకారు కావాలంటున్నది, కాలేజీకి పోవడానికి, అన్నట్లు అడగటం సరచి పోయాను. నాన్నగారి పేరేమిటమ్మా?"

"వారిపేరు రామన్నగారు. వారెన్నో గ్రంథాలను రచించారు"

"వారి పేరును, వారి ఖ్యాతిని మేము కూడా విన్నామమ్మా! వారి బిడ్డవా తల్లీ నీవు! వారి పుస్తకాలు ఒకటి రెంటిని చదివాను, అదిగో, చిన్నపిల్ల వచ్చేసింది. అమ్మా, మాలతీ! ఇలారా?" "అంటూ బడి నుండి తిరిగి వచ్చిన తన చిన్నకూతురిని శ్యామలాంబగారు పిలిచారు. ఆ పిల్లదగ్గరకు రాగానే. "ఇదిగో నమ్మ, అక్కయ్య! నమస్కారంచేయి" అంది.

మాలతి ఆ విధంగానే ఇందిరకు నమస్కారం చేసింది.

"అమ్మా, మాలతీ! ఏమి చదువుతున్నావు?" అని అడుగుతూ ఇందిరమాలతిని దగ్గరగా తీసుకొంది.

"నాల్గవపారం, అక్కా!" మాలతి జవాబు యిచ్చింది.

బయట కారు హారన్ వినిపించింది. "అదిగో, కుసుమ కూడవచ్చేసింది." అని చెప్పి ముగించేలోగా శ్యామలాంబగారి పెద్ద కూతురు లోనికి ప్రవేశించి, గబగబా మేడ మెట్లు యెక్కి పైకి పోతూవుంది. శ్యామలాంబగారు. 'అమ్మాయ్ కుసుమా! ఇలారా!" అంటూ పిలిచింది.

మాటను వినిపించు కోకుండానే వెళ్ళిపోయి, పుస్తకాలను పడేసి బయటకు వచ్చి. "ఎందుకమ్మా?" అంటూ పైనుండే అడిగింది.

"ఇలా క్రిందకు ఒకసారిరా" అంటూ శ్యామలాంబగారు పిలిచి, ఇందిరవేపు తిరిగి. "చూశావా, తల్లి! దాని అహంభావం!" అంది.

"వెళ్ళుదువులే. తల్లీ! కారు రాగ మీయింటికి వంపిస్తాను అన్నట్లు అడగడం సరచిపోయాను. పేరేమిటమ్మా?" అంటూ శ్యామలాంబగారు అడిగారు.

"ఇందిర...కారు అక్కరలేదండి, నెమ్మదిగా వెళ్లిపోతాను."

"వద్దు! వద్దు...డ్రైవర్?" అంటూ శ్యామలాంబగారు పిలిచారు. కారు డ్రయివరు లోనికి రాగానే "వారిని వారింటికి తీసుకు వెళ్ళి విడిచిపెట్టిరా" అంటూ వీరు డ్రయివరుకుచెప్పి. ఒకరోజొకరు రోజులలో మీ యింటికివచ్చి కల్సుకొంటాను. నీవు నా బిడ్డలతో సమానం, తల్లీ! జాగ్రత్తగావెళ్ళిరా" అంటూ ఇందిరను కారువరకు తీసుకు వెళ్ళింది. ఇందిర శ్యామలాంబగారికి నమస్కారంచేసి, "వెళ్ళివస్తాను అమ్మా!" అంటూ సెలవు తీసుకొని కారులోనికి యెక్కింది. కారు బయలుదేరింది.

చీకట్లు నాల్గువేపులా అలముకొంటున్నాయి. వీధులలో దీపాలు వెలిగాయి. ఇంటి దగ్గర పిల్లలు యెలాగున్నారో అని ఆమె హృదయం ఆందోళన పడసాగింది. కారు వేగానికి ముందుగా ఆమె హృదయ వేగం అధికం కాసాగింది. కారు శ్యామలాంబ గుడి రోడ్డుమీదుగా, కృష్ణా సినీమా దగ్గరనుండి మెయిన్ రోడ్డుమీదకు చేరుకొంది. సినీమాల దగ్గర జనం రద్దీ చాల యెక్కువగావుంది. రోడ్డు పొడుగునా పొగాకు కంపెనీనుండి వస్తున్న ఆడ కూలీలు టిఫిన్ కారియర్స్‌తో నడుస్తున్నారు. ఆవేళ బట్వాడాల రోజు కనుక, ఆంస్యంగా వస్తున్నారు. వచ్చే పోయే మోటారుకారులను, రిక్షాలను తప్పించుకుంటూ కారు గూడ్సుషెడ్ లెవల్ క్రాసింగ్ దగ్గరకు వెళ్ళేటప్పటికి గేటు వేయబడింది. కారు నిలిచి పోయింది. అయినా ఆమె హృదయ వేగం మాత్రం ఆగలేదు పాత గూడ్సుషెడ్ దగ్గర నుండి రైలు ఇంజన్ క్రొత్త గూడ్సుషెడ్ లోనికి ప్రవేశింపగానే గేటు తెరవబడింది. కారు తిరిగి బయలు దేరింది. అయితే కారు వేగంతో ఆమె హృదయవేగం పోటీపడసాగింది. చివరకుకారు తమవీధి మొగదు చేరుకోగానే ఇందిర కారు డ్రయివరును నిలవమంది. కారు నిలిచింది. ఇందిర క్రిందకు దిగి. తమ యింటి వైపు చక చకా నడిచి వెళ్ళిపోయింది.

ఇందిర వెళ్ళరూపుంపే డ్రయివరు. "ఏమండీ! అమ్మగారు మీ యింటిని తెలుసుకొని రమ్మన్నారు" అంటూ అడిగాడు. ఇందిర ఆగి. అక్కడనుండే తమ యింటి అనవాలను తెలియజేసి వెళ్ళిపోయింది.

ఇందిర ఇంటికి వెళ్ళి చూసేటప్పటికి శాశం వేసివుంది. అక్కడ యెవరూ కనిపించలేదు. ఆమె నిస్త్రాణపోయింది.

6

ఇందిర సొమ్మలిల్లి పడిపోయిన నాలుగు బాటల కూడలి సమీపంలో కుదివేపున "శ్రీ వెంకటేశ్వర ప్రింటింగ్ ప్రెస్" వుంది. ఈ పేరుతో ప్రచురిస్తున్న బోర్డుపైన "అన్నిరకాల అచ్చుపనులు యిచ్చుట సకాలంలో తక్కువ వెలకు చేసి యివ్వబడును" అని కూడ చిన్న అక్షరాలతో వ్రాసివుండటం కనిపిస్తుంది.

ఆ ప్రెస్ ముందు గదిలో కూర్చుండి వున్నవారికి రోడ్డుమీద యేమి జరుగుతూవుందో: రోడ్డుమీద నిలిచివున్న వారికి ఆ గదిలో యెవరు వున్నదీ స్పష్టంగా కనిపిస్తుంది. ఇందిర సొమ్మసిల్లి పడిపోవటం ఆ గదిలో కూర్చుండి వున్న ఒక నవయువకుడు చూశాడు. అతడు నోటుపుస్తకంలో యీ విధంగా వ్రాసుకొన్నాడు. "ప్రపంచంలో ప్రజలు అకలి మంటలతో అలమటిస్తూవుంటే కవిత్వానికి కావ్యానికి చోటెక్కడ? ఈ నాడు అకలిబాధతో సొమ్మసిలిన ఒక అబల నడి రోడ్డుమీద పడిపోయిందంటే ఒక స్త్రీకి మంగళకరమైన పరిస్థితు లెక్కడ? ఎక్కడ చూసినా అకలి మంటలు లంబగొండితనం-మోసం విరవిహారంచేస్తున్నాయి. ఇక యీ దేశానికి ముక్తనేదిలేదా? దేశమే యారీతిగా తయారగుతే ఇక సాహిత్యం. కావ్యాలు అనేవాటికి ఉనికి వుందా? ఈ బాధలనుండి మానవజాతికి విముక్తనేదిలేదా? నవనాగరికత కలిగిన విద్యావతియైన ఒకయువతి అకలి బాధతో హృదయం ఆ వేదనతోనిండి ఉరకలెత్తుతూ ఆ నడివీధిలో సొమ్మసిల్లి పడిపోతే-నాల్గు వేపులనుండి వచ్చిన బండ్లలోని పెద్ద మనుషులు వింతగా చూస్తున్నారేగాని, ఒకరైనా ఆమెను గురించి విచారించినవారు వున్నారా? ఇదేనా లోకం తీరు!"

ఆ యువకుని పేరు చంద్రం, అందమైన ముఖం, సూనూగుమీసాలు, చూసే వారికి ఆ నవ్వుముఖం ఎంతో ముచ్చటగావుంది. అతనితో కొంచెంసేపు మాట్లాడాలని విస్తుంది. ఆతడి మాటల ధోరణికూడ ఎంతో మధురంగావుంది, కితకిత పెట్టినట్లు అనిస్తుంది. చాలా సాధారణ జీవితం అతనిది. పైజామాకమీజు.నున్నని క్రాపు.

అతడు ప్రతిదినమూ దినపత్రికను వ్రాస్తూ వుంటాడు, అందుకని అతడు ప్రత్యేకంగా "డైరీ" సైజులో రెండు పుస్తకాలు బైండు చేయించాడు. ఒకదానిలో తాను చదివిన పుస్తకాలనుండికొన్నిపేజీలు వ్రాసుకుంటాడు. రెండవ దానిలో తనకు యేర్పడిన భావాలను, అప్పటికి అప్పుడు తనకుకలిగినఉద్రేకపూరిత కవితను గద్యరూపంలోగాని, పద్యరూపంలో గాని, లేక గేయరూపంలోగాని వ్రాస్తాడు. ఇవిగాక, మూడవపుస్తక ఒకటుంది. అందులో ప్రెస్సుకు సంబంధించిన జమా ఖర్చులు, ఇతర వివరాలు నోటు చేసుకొంటాడు.

చంద్రం ఆ ప్రెస్సుకు మేనేజరు-ప్రూఫు రీడరు. ఇంకా చెప్పాలంటే బిల్లు కలెక్టరు కూడా. అంతటితో సరిపోలేదు.' - కవి కూడాను. దానితోబాటు చురుకైన వ్యక్తి. ఏదోఒక పనిని చేస్తూ వుంటటమే స్వభావం కలవాడు. ప్రెస్సులోని ప్రతివారితో చాలా చనువుగా వుంటాడు. అమాటా ఈమాటా చెప్పి వారిని నవ్విస్తూ వుంటాడు.

ఆరోజు సాయంత్రం అతడు ప్రెస్సులోని ముందుగదిలో కూర్చుంది ఆ లోజున అతడు కన్నులారా చూసిన ఘటనను గుర్తుకు తెచ్చుకొన్నాడు. ఒకచేత గొడుగు పట్టుకొని మండుటెండలో వస్తూ, కారులమధ్య చిక్కి ఒక అబల బేలమై పడిపోవటం కండ్లార చూశాడు. అతడి హృదయం కరగిపోయింది. ఎంతో బాధపడ్డాడు, ఆ బాధను తన కవితా ధోరణితో రెండుపాదాలు పూర్తిచేశాడు. ఆ ముఖాన్ని అతడు స్వప్నలోకంలో తనివి తీర పరికిస్తూ అలా పుండిపోయాడు ఇంతలో లోపలినుండి పిలుపురాగానే తన నోటు పుస్తకాన్ని టేబులుమీద విడిచి చంద్రం లోపలికి వెళ్ళాడు.

ఇంతలో చిన్నకారు ఒకటివచ్చి ప్రెస్సు ముందు నిలిచింది. అందులోనుండి ఒక పెద్ద మనిషి దిగి, ముందుగదిలోకి టేబులుముందున్న కుర్చీలో కూర్చున్నాడు. బల్లమీద వున్న నోటు పుస్తకాన్ని తెరచి చూశాడు. భావకవితను వరికించాడు. నిన్న జరిగిన ఘటనపై చంద్రం వ్రాసిన ఉద్రేకపూరిత మైన గీతంలోని రెండు చరణాలను, కవిత్వం వెల్లు విరిసిన ఆవేశపూరితమైన వాక్యాలను చదివాడు. అతడి కండ్లు ఎర్రబడ్డాయి. కను బొమలు పైకెగసాయి. వెంటనే టేబుల్ మీద వున్న గంటను రెండుసార్లు కొట్టాడు. లోపల నుండి కుర్రవాడు పరుగెత్తుకొంటూ వచ్చాడు.

"ఒరేయ్, చంద్రం ఎక్కడ?" అంటూ ఆ పెద్దమనిషి ప్రశ్నించాడు. అతడే ఆ ప్రెస్సుకు యజమాని వెంకటేశ్వర్లు నాయుడుగారు.

"లోపల మిషనుదగ్గిర వున్నారండి?" కుర్రాడు బదులు చెప్పాడు

"అగాడిదను వెంటనే పిలు. పనిచేయటానికి వున్నాడా!" లేక కవిత్వం వ్రాయటానికి వున్నాడా? అంటూ ఆ కుర్రాడిమీద ఉగ్రుడైపోయాడు నాయుడుగారు.

కుర్రాడు లోనికివెళ్ళి చంద్రాన్ని తీసుకు వచ్చాడు. చంద్రాన్ని చూడగానే.

"ఏమ్ గాడిదా! నువ్వా లోకాన్నిసంహరిస్తూ ఉద్ధరించేది! నిన్ను నీవు ఉద్ధరించుకోలేవు గాని. సంహరిస్తూ ఉద్ధరించటానికి బయలు దేరావు. ఇదా నీవిక్కడ కూర్చుని ఒలకబోస్తున్న పని. నీకు బుద్ధి వుందా లేదా" అంటూ నాయుడుగారు గబగబా రెండు కేకలు వేశారు.

నాయుడుగారి చేతిలో నోటు పుస్తకం వుండటం చూసి అప్పుడే గ్రహించాడు చంద్రం. "పాపం! ఒకమ్మాయి రోడ్డుమీద పడిపోయింది. నాకంట్లారా చూశాను" అంటూ వినయంగా బదులుచెప్పాడు చంద్రం.

"ఏ నోరుముయ్!" అంటూ నాయుడుగారు తమ చేతిలోని పుస్తకాన్ని చంద్రం ముఖం మీదకు గిరాటు వేశారు. చంద్రం ఆ పుస్తకాన్ని నలిగిపోకుండా అంది పుచ్చుకొన్నాడు.

నాయుడుగారు అక్కడనుండి లేచి లోపలికి వెళ్ళారు. అది అవకాశమనుకొని, చంద్రం కుర్చీలో కూర్చుంది ఆ నోటుపుస్తకాన్ని తెరచాడు. అంతవరకు అతడి ఆలోచనలలో అలలుగాబయలుదేరిన అమ్మాయిపై కవితను ఆ పుస్తకంలో గిలికాడు. తరువాత పు